Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



బాబు షూరిటీ, మోసం గ్యారంటీ.. గ్రామాల్లో తీసుకొని వెళ్ళాలి

విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:66 | బుధవారం | జులై 16, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.14 | Issue No.66 | Wednesday | 16 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## భూమికి చేరుకున్న శుభాంశు శుక్లా.. అభినందించిన ప్రధాని మోదీ

అంతరిక్షం నుంచి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన యాక్సియం-4 మిషన్‌పై భారత ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ మిషన్‌లో భాగంగా ప్రయాణించిన భారతీయ వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా తిరిగి భూమిని చేరిన విషయం దేశం మొత్తాన్ని గర్వపెట్టింది.



న్యూఢిల్లీ:అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని భారత కీర్తి పతాకాన్ని సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా పుడమికి తిరిగొచ్చాడు. శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములతో ISS నుంచి బయల్దేరిన క్రూ డ్రాగన్ C213 'గ్రేస్' క్యాప్సూల్ జులై 15న మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా తీరంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. జూన్ 26, 2025న భారత వైమానిక దళ టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా ISS (అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం)లో అడుగుపెట్టి చరిత్ర సృష్టించాడు. 39 ఏళ్ల వయసున్న శుక్లా ISSకు వెళ్లిన తొలి భారతీయుడిగా, 634వ వ్యోమగామిగా ఘనత పొందారు. మరో ప్రత్యేకత ఏంటంటే 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి భారతీయుడూ ఆయనే. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్ష యాత్రలో పాల్గొన్న రెండో భారతీయుడిగా శుక్లా రికార్డుకెక్కారు.

మిగతా 2లో

# వీరు బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లేనా...లేక...?






వీరికి కప్పం కడితే అక్రమ కట్టడాలు కట్టుకోవచ్చా...
వీరికి లంచాల కోడం ఎన్ని లాలూచీ పనులైన చేస్తారేమో..
వీరి అక్రమాల కోసం ఎన్ని అక్రమాలైనా చేస్తారా..
ఈ అక్రమాలు సక్రమాలు చేయడానికేనా వీరి ఉద్యోగం
వీరి అక్రమాలకు అండ దండ చీఫ్ సిటీ ప్లానర్ ఉన్నట్లేనా...
కట్టడం కట్టడం వెనుక ఎన్ని కక్కుర్తి పనులో మరి...
కూటమి ప్రభుత్వ మైనా...
ఏ ప్రభుత్వమైనా ఇంతేనా..
పశ్చిమ లోనే ఎందుకింత అరాచకం...
ఎమ్మెల్యే సుజనా చౌదరి ఉన్నా కూడా ...?
పశ్చిమ లోనే ఇలా ఎందుకు...!

## ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసే వారేలేరా...?

(రామమోహన్ రెడ్డి)

తమ అవినీతి కోసం అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తూ తమ కడుపు నింపుకోవడం కోసం కార్పొరేషన్ ఆదాయనికి గండి కొడుతున్న కక్కుర్తి అధికారుల తీరు చూస్తుంటే ఇదేనా ఈ కార్పొరేషన్ అధికారుల తీరని ఆశ్చర్య పోతున్నారు అక్కడి ప్రజలు.ఈ అధికార యంత్రాంగం దోచుకు తినడానికి సిద్ధపడుతూనే ఉన్నారంటే ఎవరిని అడగాలి.. ఎమని ప్రశ్నించాలానే ఆలోచన మొదలవుతుంది. లక్షల రూపాయల జీతాలు తీసుకుంటూ తమ సిరా చుక్క కోసం రక్తపు చుక్కలను సైతం వదలని విదంగా అనుమతులు ఇవ్వడానికి అక్షరాల లక్షలు కావాలని అడగడం ఇవ్వకపోతే అడ్డంకులు సృష్టించడం ఇస్తే ఏ ఆటంకాలు లేకుండా అక్రమ నిర్మాణాలు చేసుకునేలా దగ్గరుండి అనుమతులు మంజూరు చేసి అతిపెద్ద నీతి మాలిన మాటలు మాట్లాడుతూ మాయలో ముంచడం ఈ మున్సిపల్ అధికారులకే చెల్లుతుందని చెప్పక తప్పడం లేదు. బెజవాడ కార్పొరేషన్ లోని పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపూ లేకుండా పోతుందని పత్రికలు ఘోషిస్తున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. నేటి పాలకుల కంటె గత పాలకులే ఎంతో మేలని కూటమి నాయకులే కొందరు కార్పొరేషన్ కు గండి కొట్టి కొత్త కొంప కట్టుకునే వారి కొంపలు కొల్లగొట్టి


మిగతా 2లో








ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు ప్రతి నియోజకవర్గంలో 50 నుండి 100 ఎకరాల భూమిని గుర్తించండి



జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు... భూసేకరణను అడ్డుకోవాలని వినతి



వేగవంతంగా కంపెనీల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి
త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, రీజనల్ స్పోక్స్ సెంటర్లు
మరింత సులభతరంగా మనమిత్ర సేవలు అందేలా చూడండి
ఐటి, ఎలక్ట్రానిక్స్, జిసిసి, డాటా సెంటర్లపై మంత్రి నారా లోకేష్ సమీక్ష

# ఐటి, ఎలక్ట్రానిక్స్, డాటాసెంటర్స్ రంగాల్లో 10లక్షల ఉద్యోగాలు లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:-

రాబోయే నాలుగేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్, డాటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జిసిసి) ద్వారా 10లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజిఎస్ శాఖల ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి), డాటాసెంటర్ల ఏర్పాటుకు ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు లక్షకోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని, ఆ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటుచేయ దానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మక సంస్థలైన టిసిఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తిచేశామని అధికారులు తెలిపారు. ఆ సంస్థలు సాధ్యమైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

మిగతా 2లో

# సీమకు జలసిరులు

హంద్రీనీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు పూర్తి
3,850 క్యూసెక్కులకు పెరిగిన కాలువ సామర్థ్యం
వంద రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేసిన కూటమి ప్రభుత్వం
మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద ఈ నెల 17న నీటిని విడుదల చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



కూటమి ప్రభుత్వం చొరవ, వేగవంతమైన నిర్ణయాలు రాయలసీమకు జలసిరులు తెచ్చాయి. హంద్రీనీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పనులు పూర్తి కావటంతో సీమ జిల్లాలు సస్యశ్యామలం కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 17వ తేదీన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయనున్నారు. ముందు ప్రకటించినట్టుగానే వంద రోజుల్లో ఈ కాలువ విస్తరణ పనుల లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. రూ.696 కోట్లతో చేపట్టిన ఈ విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ ప్రవాహ సామర్థ్యం 3850 క్యూసెక్కులకు పెరిగింది. రాయలసీమకు తాగు, సాగునీరివ్వాలన్న సంకల్పంతో రోజువారీ టార్గెట్లు పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫేజ్ 1, ఫేజ్ 2 కాలువ పనుల్ని పరుగులు పెట్టించారు. ప్రస్తుతం ఫేజ్ 1 కాలువ విస్తరణ పనులతో అదనంగా 1600 క్యూసెక్కుల మేర నీటిని తరలించేందుకు అవకాశం కలిగింది. దీంతో జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంతో నీటిని నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ఆయకట్టుకు సాగునీరు, 33 లక్షల మంది ప్రజల కు దాహార్తిని తీర్చేలా కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసింది.

మిగతా 2లో




- రైతు సేవా కేంద్రాల్లో అధికారుల చేతివాటం
- విచారణలోనూ బెదిరింపులు

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

2

# నిర్వహణ నిధులు నొక్కేశారు!

ప్రజాభూమి

## టీడీపీ ఉన్మాదులను తయారు చేస్తోంది: వరుదు కల్యాణి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ ఉప్పాల హారికపై టీడీపీ గూండాలు దాడి చేశారంటూ వైసీపీ మహిళా విభాగం నేతలు విజయవాడలో ధర్నా చేశారు. మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ... మహిళపై దాడి జరిగితే హోంమంత్రి అనిత స్పందించలేదని విమర్శించారు. మహిళలపై దాడి చేసే వారికి అదే చివరి రోజన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎక్కడని ప్రశ్నించారు. జడ్పీ ఛైర్మన్ పక్క నియోజకవర్గంలో పర్యటించకూడదా? అని ప్రశ్నించారు. కూటమి పాలనలో ప్రజలు విసుగు చెందుతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఉన్మాదులను తయారు చేస్తోందని ఆరోపించారు. చంద్రబాబు సర్కార్ కు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.

# సంపాదకీయం

## ఏపీ వర్సెస్ తెలంగాణ.. జల వివాదాలు.. కొన్ని చిక్కులు!



''రాష్ట్రం విడిపోతే.. నీటి యుద్ధాలు వస్తాయి. ఇది రాసిపెట్టుకోండి!'' అని ఉమ్మడి రాష్ట్ర చిట్టచివరి ముఖ్య మంత్రిగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు గుర్తుండే ఉంటాయి. అయితే.. ఆయన చెప్పి నంత కాకపోయినా.. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మాత్రం వివాదాలు కొనసా గుతూనే ఉన్నా యి. ఎప్పటికప్పుడు సమస్యలు పెరుగుతూనే పోతున్నాయి. అయితే.. దీనికి రాజకీ యాలు కూడా తోడు కావడంతో ఇబ్బందులు పెరుగుతున్నాయన్నది వాస్తవం.ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మూడు సమస్యలు ఉన్నాయి. వీటిపైనే ఇప్పుడు పోరు సాగుతోంది. 1) కీలకమైన కృష్ణానదిపై నిర్మించిన నాగార్జున సాగర్‌లో తమకు ఎక్కువ కేటాయింపులు కావాలని తెలంగాణ కోరుతోంది. కానీ.. దీనికి ఏపీ ససేమిరా అంటోంది. అంతేకాదు.. తెలంగాణ ప్రభుత్వం తమకు కనీస సమాచారం కూడా ఇవ్వకుండానే విద్యుత్ ఉత్పత్తి చేస్తోంద న్నది ఏపీ వాదన. కానీ, తెలంగాణ మాత్రం.. తమకు ఆ హక్కు ఉందని వాదిస్తోంది. ఇది 2019-24 మధ్య పోలీసులు తన్నుకునే వరకు కూడా వచ్చింది.

) రాష్ట్ర విభజనకు ముందు.. బ్రజేష్ కుమార్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు జరిపింది. అప్పట్లో ఉమ్మడి గా ప్రాజెక్టులను నిర్ణయించి.. నీటి కేటాయింపులు చేసింది. కానీ.. తెలంగాణ విడిపోయిన తర్వాత.. కొత్తగా నిర్మించే ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు లేకుండా పోయాయి. ఇది ప్రధాన సమస్యగా తెలంగాణ ప్రభుత్వం పేర్కొంటోంది. పైగా.. గత సీఎం కేసీఆర్.. కృష్ణాలో తమకు 42 శాతం వాటా చాలని సంతకాలు చేసినట్టు సీఎం రేవంత్ రెడ్డి ఆరోపి స్తున్నారు. ఈ క్రమంలో ఈ వాటాను తమకు 52 శాతం వాటా చేయాలన్నది ఆయన వాదన.

దీంతో కొత్తగా ప్రాజెక్టులు కట్టుకునేందుకు అవకాశం ఉంటుందని.. ఉన్నవాటికి నీటి కేటాయింపులు కూడా ఎరుగుతాయని ఆయన వాదిస్తున్నారు.

3) బనకచర్ల(గతంలో సీమ ఎత్తిపోతల) ప్రాజెక్టును తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకి స్తోంది. కానీ.. దీనిపై ఏపీ వాదన మరో విధంగా ఉంది. గోదావరిలో మిగిలే జలాలను, ముఖ్యంగా సముద్రంలో కలిసే జలాలను మాత్రమే తాము బనకచర్లకు పోలవరం నుంచి తరల ిస్తామని చెబుతోంది. కానీ, అసలు మిగులు జలాల లెక్కతేల్చకుండా ఎలా తరలిస్తారన్నది తెలంగాణ వాదన. అంతేకాదు.. ప్రతి సంవత్సరం మిగులు ఉండదని.. అప్పుడు కూడా ఏపీ తరలించే అవకాశం ఉంటుందన్నది తెలంగాణ చెబుతోంది.

ఈ నేపథ్యంలో ప్రధానంగా ఈ మూడు చిక్కులు తేలితే తప్ప.. రెండు రాష్ట్రాల మధ్య అంతో ఇంతో జల వివాదాలకు బ్రేక్ పడే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు.

## భూమికి చేరుకున్న శుభాంశు శుక్లా.. అభినందించిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

యాక్సియమ్-4 లాంచ్: యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్-9 రాకెట్‌ను జూన్ 25న అంతరిక్షంలోకి ప్రయోగించారు. ఈ మిషన్‌లో శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబోర్ కాపు పాల్గొన్నారు. భూమి చుట్టూ 28 గంటల ప్రయాణం తర్వాత వ్యోమగాములు బయల్దేరిన స్పేస్‌క్రాఫ్ట్ ISSకు డాక్ అయింది.జూన్ 26న ISSకు చేరుకున్న ఈ నలుగురు వ్యోమగాములు అమెరికా, భారతదేశం, పోలాండ్, హంగేరీ, సౌదీ అరేబియా, బ్రెజిల్, నైజీరియా, UAE, యూరప్ అంతటా ఉన్న దేశాలతో సహా 31 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ మైక్రోగ్రావిటీలో దాదాపు 60 శాస్త్రీయ అధ్యయ నాలు, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించారు. వాటిలో భారతదేశం ఇస్రో ద్వారా ఏడు కీలక అధ్యయనాలను ఈ మిషన్‌కు అందించింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల పాటు విస్తృత పరిశోధనలు జరిపిన అనంతరం నిన్న అంటే జులై 14న సాయంత్రం 4:45 గంటలకు ISSతో క్రూ డ్రాగన్ C213 'గ్రేస్' క్యాప్సూల్ అన్‌డాకింగ్ ప్రక్రియ నిర్వహించారు. పలు ఆర్బిటల్ ప్రక్రియల అనంతరం ఇవాళ మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా తీరంలో క్రూ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ ల్యాండ్ అయింది.

వెంటనే శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబోర్ కాపు వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నారు. అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూమిపైకి చేరగానే ఇక్కడి వాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు ఈ చర్యలు తీసుకోనున్నట్లు ఇస్రో పేర్కొంది. అందుకోసం వారం రోజుల పాటు రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచనున్నట్లు తెలిపింది. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వివరించింది.

### శుక్లాను స్వాగతించడంలో దేశంతోపాటు నేనూ చేరతాను: ప్రధాని మోదీ

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి సురక్షితంగా భూమికి తిరిగి వచ్చిన భారత ముద్దుబిడ్డ శుభాంశు శుక్లాకు ప్రధాని మోదీ వెల్‌కమ్ చెప్పారు. ఐఎస్‌ఎస్‌ను సందర్శించిన భారత మొట్టమొదటి వ్యోమగామిగా రికార్డు నెలకొల్పిన ఆయనను ప్రధాని అభినందించారు. శుక్లా తన అంకితభావం, ధైర్యం, మార్గదర్శక స్ఫూర్తితో బిలియన్ల కలలను ప్రేరేపించారని అన్నారు. ఇది మన సొంత మానవ అంతరిక్ష విమాన మిషన్ అంటే గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుందని పేర్కొంటూ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

ఏంటీ గగన్‌యాన్?: గగన్‌యాన్ అనేది భారత్ ప్రతిష్టాత్మ కంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష మిషన్. ఈ మిషన్ ద్వారా ముగ్గురు వ్యోమగాములను 400 కి.మీ భూమి అత్యల్ప కక్ష్య (LEO) కు పంపించడమే ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో 'గగన్‌యాన్' మిషన్‌కు ముందుగా శుక్లా చేసిన 'యాక్సియం మిషన్ 4' ప్రయాణం ఒక ముఖ్యమైన ఎక్స్‌పీరియన్స్‌ను అందించడంలో తోడ్పడుతుంది.

## వీరు బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లేనా...లేక...?

మొదటిపేజీ తరువాయి

తమ కొంపలు బాగుచేసుకుంటుంటే అడిగే నాథుడు కరువయ్యారనే విమర్శలు లేకపోలేదు.పశ్చిమ నియోజక వర్గ లోని బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లు నాటి కంటే ఎక్కువగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ తమ సంచులు నింపుకుంటుంటే ఆ అవినీతి అధికారులపై చర్యలు తీసుకునే వారు లేరా అన్న అనుమానాలు వ్యక్త మ వు తున్నాయి. ఇందుకు నిదర్శనంగా వన్ టౌన్,43 డివిజన్ ,40 డివిజన్,భారతీనగర్ హరినారా య వీధి,46 డివిజన్ రాజీవ్ శర్మ నగర్ ,53 డివిజన్ పాపయ్య నాయుడు వీధి తదితర ప్రాంతాల్లో జరుగు తున్న అక్రమ నిర్మాణాలను ఉన్నతాధికారులు పరిశీలిస్తే పెద్ది ప్రసాదం ఎంత ముట్టింది, అంజిబాబు బాగానే ఇచ్చుకున్నాడా మురళీ గానం ఎంత బాగా వినపడిం దో అట్లే అర్థమవుతుంది. ఆయితే ఈ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ల అవినీతి పై ఉన్నతాధికా రులకు పిర్యాదు చేయడం కోసం స్పందన ,కార్పొరేషన్ పిర్యాదు విభాగంలో ఇచ్చిన కూడా అక్కడ ఉండే సిబ్బంది నే కాదు ఆఖరికి కమిషనర్ కు కూడా కాసులివ్వ నిదే ప్లాన్ ఇవ్వడం కుదరదని చెప్పుకొస్తుండటం తో నిర్మాణ దారుల్లో కొంతమంది అడిగినంత ఇచ్చుకో వడం జరుగుతుండగా బ్రోకర్ లు ,అక్రమ నిర్మాణ దారులు అడ్డగోలు వ్యవహారం చేసుకోవడం అనుకున్న అంత స్తులు హాయిగా అనుమతులు అరకొర ఉన్నట్లు చూపిం చడం నిర్మాణం చేపట్టడం పరిపాటిగా మరిపో తూ నే ఉంది.ఇక ఆయా కార్పొరేటర్ ల సంగతి చెప్పనక్కర్లేదు. అందిన కాడికి మొదట వారే దోచుకోవడం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ కండువా కప్పుకుని తమ కక్కుర్తి పనులు చేసుకోవడం మళ్ళీ కార్పొరేషన్ మీటింగ్ లలో కహానీ మాటలు మాట్లాడి అబ్బా అనిపించుకోవడానికి ప్రయత్నం చేయడం అలవాటుపడిన సందర్భంలో ఈ అక్రమ కట్టడాలకు కళ్లెం వేసేదెవరు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ ఏరియా ప్రాతినిధ్యం వహించే ఎమ్మెల్యే ఈ అధికారుల తీరుపై ఆలోచన చేసే తీరిక లేదా ఆయన కూడాఅమ్యామ్యా కు అలవాటు పడ్డాడా అన్న అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కూటమి ప్రభు త్వంలో ఏదో ఒక పార్టీని ఆశ్రయించిన ఈ అక్రమ నిర్మా ణ దారులు అంతా మనవారే అని అనుకోవడం అ మ్యా మ్యా చేసుకోవడం అంతా మామూలే అన్న ధోరణి ఏర్ప డినట్లు తెలియ వస్తుంది.దీనితోఈ నీతి లేని అధికా రులు కూడా నాకింత నీకింత అని అనుకుంటూ అప్పనంగా దోచుకుంటున్న ట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. అందుకు నిదర్శనం గా పశ్చిమ నియోజకవర్గ పరిధిలో వెలుస్తున్న అక్రమ కట్టడాలను చూస్తే అట్లే అర్థమవు తుంది. ఇలాంటి అవినీతి అధికారులున్నంత కాలం ఈ అక్రమ కట్టడాలు ఆగవన్న తీరు అక్కడ నెలకొన్నది.

## సీమకు జలసిరులు

మొదటిపేజీ తరువాయి

మల్యాల నుంచి జీడిపల్లి వరకూ 216 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి కావటంతో జీడిపల్లి, కృష్ణగిరి, పత్తికొండ, గాజులదిన్నె సహా స్థానికంగా రాయలసీమ జిల్లాల్లోని చెరువులను కూడా నీటితో నింపనున్నారు. దీంతో సీమ జిల్లాల్లో భూగర్భజలాలు గణనీయంగా పెరిగేందుకు ఆస్కారం కలిగింది. 12 ఏళ్ల తర్వాత మళ్లీ 40 టీఎంసీలుగతంలో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ పూర్తి సామర్థ్యం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండటంతో ఇప్పటి వరకూ 1-2 సార్లు మాత్రమే వరద సమయంలో 40 టీఎంసీల నీటిని వినియోగించుకున్న పరిస్థి తి. ప్రస్తుతం కాలువల సామర్థ్యం 3,850 క్యూసె క్కుల కు పెరగటంతో ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు 40 టీఎంసీల వరద జలాలను ఈ ఏడాదిలో రాయలసీమ జిల్లాలకు వినియోగించుకునే అవకాశం కలగనుంది. ము ఖ్య మంత్రి ఆదేశాల మేరకు శరవేగంగా హంద్రీనీవా కాలు వ ఫేజ్ 1 విస్తరణ పనుల్ని జలవనరుల శాఖ పూర్తి చేసింది. నెలకు దాదాపు 4.27 టీఎంసీల చొప్పున నాలు గు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎం సీల నీటి ని తీసుకు నేందుకు అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా కలిగింది. దీంతో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు కేటా యించిన 40 టీఎంసీల నీరు కర్నూలు, అనంత పురం, చిత్తూరు, కడప జిల్లాల తాగు, సాగునీటి కష్టాల్ని తీర్చనున్నాయి.

## జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు... భూసేకరణను అడ్డుకోవాలని వినతి

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయిం చడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంట భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు.ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. "రెండు మూడు నెలలుగా ఈ భూముల గురించి రైతులు పోరాడుతున్నారు. ఏడాదికి రెండు పంటలు పండే భూములు వారి నుంచి లాక్కునే ప్రయత్నం జరుగుతుంది. రైతులు తమ గోడు జగన్ గారిని కలిసి చెప్పు కు న్నారు. ఇండోసోల్ కంపెనీకి మా ప్రభుత్వ హయాంలో మరో చోట భూములు కేటాయించాం. కానీ మేం కేటాయించిన చోట కాకుండా, ఇండోసోల్ కంపెనీకి ఈ కూటమి ప్రభుత్వం కరేడు వద్ద భూములు కేటాయించింది. దీనిని మేం వ్యతిరేకిస్తాం అని జగన్ గారు చెప్పారు. ఇది అన్యాయమన్నారు. రైతులను ఇబ్బంది పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సారవంతమైన భూములు రైతులకే చెందాలి కానీ, ఇలాంటి భూములు ఇవ్వకూడద న్నారు. సాగుకు నిరుపయోగం అయిన భూములు ఇస్తే ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ గారు చెప్పారు" అని వివరించారు.

## ఐటి, ఎలక్ట్రానిక్స్, డాటాసెంటర్స్ రంగాల్లో 10లక్షల ఉద్యోగాలు లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

ఇటీవల తమ బెంగుళూరు పర్యటనలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి)ల ఏర్పాటుకు ఎఎన్ఎస్ఆర్, సత్వ సంస్థలు ఎంఓయులు కుదుర్చుకున్నాయని, ఈ రెండింటి ద్వారానే యువతకు 35వేల ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. ఎంఓయులు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో వర్కింగ్ స్పేస్ సిద్ధం చేయాలని సూచించారు. త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్ ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను త్వరలోనే ప్రారంభించను న్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు. దీంతోపాటే విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను కూడా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి టిసిఎస్, ఎల్ అండ్ టి, ఐబిఎంల భాగస్వామ్యంతో కంపెనీ ఏర్పాటైందని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టిసారించాలని అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించతలపెట్టిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన ఎకో సిస్టమ్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల సమయంలో డ్రోన్లసేవలు ఎంతగానో ఉపకరించాయని, వ్యవసాయం, పోలీసింగ్, వాతావరణం తదితర శాఖల్లో డ్రోన్ల వినియోగంపై నెలకో జిల్లాలో ఈవెంట్లు నిర్వహించి ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు. మనమిత్ర సేవలు విస్తృతపర్చండిపౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృత ప్రచాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మొత్తం 702 సేవలకు 535 సేవలను ఇప్పటికే మనమిత్ర ద్వారా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి చెక్ పెట్టాలని, కులధృవీకరణ పత్రంతో సహా విద్యాసంబంధిత అన్నిరకాల సర్టిఫికెట్లు బ్లాక్ చైన్ తో అనుసంధానం చేసి మనమిత్ర ద్వారా సులభతరంగా పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని 45వేల ప్రభుత్వపాఠశాలల్లో ప్రతిస్కూలుకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ఎయిర్ పోర్టుల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐటి అండ్ సి స్పెషల్ సెక్రటరీ సుందర్ ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సిఓ ప్రకార్ జైన్, ఎపిటిఎస్ ఎండి సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

## నిర్వహణ నిధులు నొక్కేశారు!

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

గత ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల (ప్రస్తుత రైతు సేవా కేంద్రాలు) నిర్వహణకు విడుదల చేసిన నిధుల్లో కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించినట్లు తెలుస్తోంది.ఈ కేంద్రాల విద్యుత్తు, ఇంటర్నెట్ బిల్లులు, క్లీనింగ్ చార్జీలు, స్టేషనరీ, తాగునీరు వంటి సదుపాయాలకు ప్రతి కేంద్రానికి నెలకు రూ.2047 చొప్పున గత ఐదేళ్లు నిధులు విడుదల చేశారు. వీటితో విద్యుత్తు, ఇంటర్నెట్ బిల్లులు చెల్లించినా మిగతా సొమ్మును కొందరు అధికారులు నొక్కేసినట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు విచారణకు ఆదేశించారు. అనంతపురం జిల్లాలోని 867 ఆర్ బికె (ఆర్ ఎస్ కె) లకు విడుదల చేసిన నిధులు, ఖర్చుల వివరాలను ఓచర్ల రూపంలో సమర్పించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. దీంతో క్షేత్రస్థాయిలో విచారణ ప్రారంభమైంది.

**హడావిడిగా ఓచర్ల సేకరణ:**

ప్రస్తుతం రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ, ఉద్యాన, సెరికల్చర్, మత్స్యశాఖ సహాయకుల బదిలీలు జరిగాయి. దీనిని ఆసరా చేసుకొని అక్రమార్కులు దొంగ ఓచర్లను సృష్టిస్తున్నారు. సిబ్బంది నుంచి బలవంతంగా వీటిని సేకరి స్తున్నారు. నిధులు ఇచ్చినట్లు, వీటిని ఖర్చు చేసినట్లు ఇవ్వకపోతే రిలీవ్ చేయబోమని, కొత్త స్థానంలో చేర్చుకోబో మని భయపెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కేవలం విద్యుత్తు, ఇంటర్నెట్ బిల్లులు చెల్లించి మిగతా నిర్వహణ ఖర్చులు 50 శాతం ఆర్ బికె (ఆర్ఎస్ కె) లకు ఇవ్వలేదని సిబ్బంది చెబుతున్నారు. స్టేషనరీ, హార్డ్ వేర్ పరికరాల మరమ్మత్తులు, క్లీనింగ్, వాటర్ చార్జీలు సిబ్బంది చాలాచోట్ల భరించారు. ఈ నిధుల గోల్ మాల్ పై ఇతర శాఖల అధికారు లతో విచారణ చేస్తే అక్రమాలు వెలుగులోకి వస్తాయని పలువురు పేర్కొంటున్నారు.

**రూ.5 కోట్ల వరకు పక్కదారి..?:**

జిల్లాలో 2020 -21 నుంచి 2024-25 వరకు 867 ఆర్ బి కే (ఆర్ ఎస్ కె) లకు ఒక్కోదానికి రూ.2047 చొప్పున మొత్తం రూ. 10.7 కోట్ల దాకా విడుదల చేశారు. ప్రతినెలా వీటిని సిబ్బందికి ఇవ్వాల్సి ఉంది. అలా చేయకుండా కొందరు అధికారులు వారి వద్దే పెట్టుకొని కొంతకాలం దాటాక నొక్కేశారు. దీనిలో రూ. 5 కోట్ల వరకు అక్రమాలు జరిగాయనే వాదన వినిపిస్తోంది. కొందరు వైసీపీ నాయకుల సహకారంతో దీనికి తెగబడ్డారని ఆరోపణలు ఉన్నాయి.

**క్షేత్రస్థాయిలో పరిశీలన:**

ఆర్ బికెలకు (ఆర్ ఎస్ కె) ఇచ్చిన నిర్వహణ ఖర్చులకు సంబంధించి లెక్కలపై విచారణ జరుగుతోంది. ఉన్నతాధికా రుల ఆదేశంతో పరిశీలనకు అధికారులను నియమించాం. ఎక్కడైనా లోపాలను గుర్తిస్తే చర్యలకు సిఫారసు చేస్తాం. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

ఉమామహేశ్వరమ్మ,అగ్రికల్చరల్ జెడిఏ, అనంతపురం

# నేడు ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుక

## సినీ ప్రముఖులు, ప్రఖ్యాత కళాకారులతో అత్యద్భుతమైన మెగా ఈవెంట్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




విశాఖ నగర నడిబొడ్డున ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుక కన్నుల పండుగ గా నిర్వహిస్తున్నట్లు వైజాగ్ ఈవెంట్ మేనేజర్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు సందీప్ కుమార్, షరీఫ్ ఖాన్ లు సంయుక్తంగా తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ బీచ్ రోడ్ లో గల గాదిరాజు ప్యాలెస్ లో బుధవారం రాత్రి ఈమా అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ వేడుకలో భాగంగా ఈవెంట్ రంగంలో ప్రతిభ వంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్లు, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు, ఈవెంట్ ఇండస్ట్రీలో భారీ ప్రొడక్షన్ లు గల దిగ్గజాలకు అవార్డులు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ముంబై , కలకత్తా , బెంగళూరు, ఢిల్లీ తదితర నగరాల నుంచి సెలబ్రిటీ కళాకారులు ఈ ఈవెంట్ లో ప్రదర్శన ఇచ్చేందుకు విశాఖకు వస్తున్నారని చెప్పారు. అనంతరం ఈ అవార్డుల వేడుకకు ప్రధాన స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న కామాక్షి క్రాఫ్ట్ అధినేతలు వెంకటేష్ ,సిరి దంపతులు మాట్లాడుతూ విశాఖలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ హంగులతో జరుగుతున్న ఈ ఈవెంట్ రాష్ట్రంలోనే ఒక ఐకాన్ గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ ఈవెంట్ కు స్పాన్సర్ గా వ్యవహరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సినీ నటుడు సమీర్, గాదిరాజు పాలెస్ జీఎం మధు, ఈమా కార్యవర్గ సభ్యులు కామేష్ పాలూరి, సురేష్ కుమార్, జి ఎన్ రాజు, సంతోష్ కుమార్, , ఆనంద్ మోహన్, ఆశ పట్నాయక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# 28వార్డు లో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసనగలం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంతోష్ మాత కాలనీ అంటే తెలుగుదేశం పార్టీ ఆఫీసు దగ్గరలో ఉన్న వీధిలో కె నర్సింగరావు ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయడం జరిగింది అనంతరం నెహ్రూ నగర్ లో ప్రచారం చేయడం జరిగింది. ఈ రెండు దగ్గర్లో కూడా ప్రజలు భాగస్వాములై వాలంతక వాలే స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా గోడలపై స్టిక్కర్లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు కూడా పాల్గొని భవిష్యత్తు విద్యుత్తు చార్జీలు పెరిగితే జీవితం అంధకారం అవుతుందని పిల్లల భావించి స్టిక్కర్ అంటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై రాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు లోకేష్ స్మార్ట్ మీట్లకు వ్యతిరేకంగా పోరాడమని మీటర్లు పెడితే పగలగొట్టమని చెప్పిన ఈ పెద్ద మనుషులే అధికారం వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్లు పెట్టడానికి పూనుకోవటం ఇది రెండు నాలుకల ధోరణి అని ఇదే సిద్ధాంతం రెండు కళ్ళు దారుణతో తెలంగాణ కోల్పోయామని నేను వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి ఇప్పుడు విద్యుత్ బరాలేయటం స్మార్ట్ మీటర్లు పెట్టడం ఇది ప్రజలకు వెన్నుపోటు అని తెలియజేశారు ఈ సందర్భంగా జగదాంబ జోన్ కళాకారుడు దానయ్య మాట్లాడుతూ ప్రజల సౌకర్యాలను చూడటం ప్రభుత్వ బాధ్యత అది విస్మరించి విద్యుత్ లాంటి ముఖ్యమైన విభాగాలను ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి పెట్టి తప్పించుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఈ సందర్భంగా జగదాంబ జోన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కర్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వస్తే ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్ గోవిందరావు ఎం సుబ్బారావు చంద్రమౌళి తో పాటు 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ వార్డు ప్రెసిడెంటు కనకరాజు కూడా పాల్గొన్నారు ప్రతి వీధిలో స్థానికులు పాల్గొని ముఖ్యంగా మహిళలు విద్యార్థికులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# సారా తయారీ కేంద్రాలపై విస్తృత దాడులు

## ఒకరిపై కేసు నమోదు ఎక్సైజ్ సీఐ కె శ్రీను బాబు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



సారా తయారీ పైన విస్తృతమైన దాడులు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ కె శ్రీనుబాబు చెప్పారు.జీలుగుమిల్లి మండలం పి. అంకంపాలెం గ్రామంలో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు నిర్వహించమని అన్నారు.ఈ దాడులలో 05 లీటర్ల నాటు సారాయి,200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసిన నట్లు చెప్పారు.ఒక వ్యక్తి ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన ఎక్సైజ్ సిఐ చెప్పారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దంపతులు

## - నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తన సతీమణితో కలిసి మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజల శాంతి, సుభిక్షత, సౌఖ్యసంతోషాల కోసం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుమల దేవస్థానంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జనసేన నాయకులు కుమార్ నాయుడు దంపతులు పాల్గొన్నారు.ప్రముఖ నేతల సమక్షంలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు, తిరుపతిలో భక్తుల సహితంగా ధార్మికవాతావరణంలో గడిపారు.

# అప్పనవీడు పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



.పెదపాడు ఎస్సై కట్టా శారద సతీష్ కి రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ, వారి యొక్క సిబ్బందితో అప్పనవీడు గ్రామము లో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి 10 మంది వ్యక్తులను అదుపులోనే తీసుకుని వారి వద్ద నుండి 11,230 స్వాధీనం చేసుకొని వారిపై పెదపాడు పోలీస్ స్టేషన్ లో కేసును నమోదు చేసినట్లు పెదపాడు ఎస్సై తెలియ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై పెదపాడు మాట్లాడుతూ పెదపాడు మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని డయల్ 112 కు గాని పెదపాడు ఎస్ఐ యొక్క ఫోన్ నెంబర్ 9440796637 సమాచారాన్ని అందించిన వెంటనే అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా పెదపాడు ఎస్ఐ కట్టా శారద సతీష్ తెలియ చేశారు

# 'ప్రణామం' కవి సమ్మేళనం గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో జులై 20న బందరురోడ్డులో గల అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో జరుగనున్న 'ప్రణామం' కవి సమ్మేళనం గోడపత్రికను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. సమాజం కోసం నిరంతరం శ్రమిస్తూ ఒక తపస్సుతో కవిత్వం రాస్తున్న కవుల సమ్మేళనానికి నేను తప్పకుండా వచ్చి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తానని, నిర్వాహకులుగా మీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మల్లెతీగ బృందానికి సూచించారు. విజయవాడ నగరం నడిబొడ్డున అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో డా. అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం పాదాల చెంతన, రోజంతా జరుగనున్న ఈ కవి సమ్మేళనాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభిస్తారని, వివిధ ప్రాంతాలకు చెందిన కవులు పాల్గొని భాష, సామాజిక స్పృహ, దేశభక్తి, ప్రపంచ శాంతి, పర్యావరణం అంశాలపై తమ కవితల్ని వినిపించవచ్చని మల్లెతీగ అధ్యక్షుడు కలిమిశ్రీ తెలిపారు. పాల్గొన్న కవులందరికీ ప్రశంసాపత్రం, బుక్ ఆఫ్ భారత్ రికార్డ్స్ చిరు జ్ఞాపికతో సత్కారం వుంటుందని, మధ్యాహ్నం భోజన ఏర్పాటు, అంబేద్కర్ స్మృతివనం పార్కు సందర్శన టికెట్స్ కూడా అందజేస్తామని మల్లెతీగ ఉపాధ్యక్షుడు చొప్పా రాఘవేంద్రశేఖర్ తెలిపారు. పూర్తి వివరాలకు 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చు.

# చెరువులను హంద్రీనీవానీటితో నింపాలి -ఎస్.ఈ.కి విన్నవించిన జన సాధన సమితి నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా మొదటి ప్రాధాన్యతగా హిందూపురం, మడకశిర ప్రాంతాలకు హంద్రీనీటితో చెరువులు నింపాలని మంగళవారం అనంతపురంలో హంద్రీనీవా ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ స్వరూప్ కు జలసాధన సమితి నాయకులు విన్నవించారు. ఈ మేరకు ఎస్.ఈ.కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జలసాధన సమితి నేతలు మాట్లాడుతూ, 2018 నుండి హంద్రీనీవా కాలువ ద్వారా హిందూపురం ప్రాంతానికి, 2019లో మడకశిర ప్రాంతానికి నీరు వచ్చినప్పటికీ ఆయా ప్రాంతాలకు ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజక వర్గాలలో 265 చెరువులు నింపాల్సి ఉండగా కేవలం 35 నుండి 40 చెరువులు మాత్రమే నిప్పుతున్నారని పేర్కొన్నారు. గత 2022, 2023, 2024 సంవత్సరాలలో ఈ ప్రాంతానికి ఏమాత్రం నీటిని విడుదల చేయలేదన్నారు. 2025 సంవత్సరంలో గొల్లపల్లి రిజర్వాయర్ కు నీరు వచ్చిన నాలుగు నెలల తర్వాత మడకశిర బ్రాంచ్ కెనాల్ కు నీరు వదిలారని పేర్కొన్నారు. పెనుకొండ నియోజకవర్గంలో 19 చెరువులకు, హిందూపురం ప్రాంతంలో నాలుగు చెరువులకు మాత్రమే నీరు ఇచ్చారని, మడకశిర ప్రాంతానికి అసలు నీరు విడుదల చేయలేదని. శ్రీశైలం ప్రాజెక్టు నుండి హంద్రీనీవా ప్రాజెక్టు కాలువకు నీరు వదులుతున్న సందర్భంలో మొదట గొల్లపల్లి రిజర్వాయర్ కు పూర్తి స్థాయిలో నీటిని నింపి వెంటనే మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా హిందూపురం, మడకశిర ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యతగా చెరువులు నింపాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్షులు, న్యాయవాది రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, రైతు కూలి సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఓపిడిఆర్ నాయకులు ప్రకాష్, పిడిఎస్ యూ నాయకులు వీరేంద్ర, జలసాధన సమితి నాయకులు వీరనారప్ప, తిప్పేస్వామి,కే ఎన్ పి ఎస్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 92 కోట్లతో 'పురం' సమగ్రాభివృద్ధి

## -వార్డు పర్యటనలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం పట్టణ సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకొని రూ. 92 కోట్ల నిధులను మంజూరు చేయించారని, ఆ నిధులు వచ్చిన వెంటనే పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లోనూ రహదారులు, మురికి కాలువల నిర్మాణాలను చేపడతామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా మంగళవారం మోతుకపల్లి ప్రాంతంలో అధికారులతో కలిసి చైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మరి కొంతమంది రహదారులు, మురికి కాలువలు, వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని చైర్మన్ కు విన్నవించారు. దీనిపై స్పందించిన చైర్మన్ వీధి దీపాలను వెంటనే బిగించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రహదారులు, మురికి కాలువల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రజలు కూడా పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. పురపాలక సంఘానికి చెందిన రోడ్లను ఆక్రమించుకొని నిర్మాణాలు చేయడం వల్ల మురుగు కాలువల శుభ్రం చేయడానికి ఇబ్బందిగా మారుతుందన్నారు. ఖాళీ స్థలాల్లో చెత్త చేయడం వల్ల, ఆ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా మారుతుందని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంలో పురపాలక సంఘానికి ఎంత బాధ్యత ఉందో అంతే బాధ్యత ప్రజలపై ఉందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రజలు సహకరిస్తే పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోనే హిందూపురం ప్రపాలక సంఘానికి గుర్తింపు తీసుకువస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు చంద్రమోహన్ యాదవ్, శీనా, రామిరెడ్డి, గోపాల్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జనార్ధన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చలో విజయవాడను విజయవంతం చేయండి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. మంగళవారం స్థానిక డి ఈ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల శ్రమను గుర్తించి, వారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా నూతన ఆర్డినెన్స్ విధానం అమలు పరిచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన విజయవాడలో సిఎండి కార్యాలయం గేటు నుంచి చాంబర్ వరకు మోకాళ్ళ మీద నడుచుకుంటూ వెళ్లి వినతిని అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి కార్మికులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యుత్, కార్మికులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

## -రూ.4.86 లక్షల ఎరువులు, విత్తనాలు సీజ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వ్యవసాయ శాఖ, విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ సంయుక్తంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల తయారీ దారులు, టోకు వర్తకులు, రిటైల్ డీలర్ల దుకాణాల్లో మంగళవారం ఎడిఎ శివకుమార్, విజిలెన్స్ ఇన్స్ పెక్టర్ శివన్న, హిందూపురం ఎడిఎ అల్తాఫ్ ఆలీ ఖాన్ లు బృందంగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాలాజీ ట్రేడర్స్, శ్రీ బృందావన ట్రేడర్స్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించి, బాలాజీ ట్రేడర్స్ లో 16.535 మెట్రిక్ టన్నుల 10:26:26, 14:35:14, 15:15:15, అమ్మోనియం సల్ఫేట్, యూరియా ఎరువుల విలువ రూ.4,86,219 ఎరువుల ను ఈ పాస్ మెషిన్ కు ఎరువుల నిల్వలకు తేడా ఉన్నందుకు జప్తు చేశారు. అదే విధంగా హిందూపురం పట్టణంలో ఉన్న డీలర్లు కచ్చితంగా స్టాక్ రిజిస్టార అప్డేట్ చేసుకోవాలని, ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొన్న ప్రతి రైతుకు తప్పక బిల్లులు ఇవ్వాలని, స్టాక్ బోర్డు పైన స్టాక్ వివరాలు నమోదు చేయాలని హెచ్చరించారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన వారిపైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకొంటామన్నారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయాధికారి సురేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పదివేల మంది ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కుల సంఘాలతో కలెక్టరేట్ ముట్టడిస్తాం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



శ్రీ సత్య జిల్లా ధర్మవరం పట్టణంలో రాష్ట్ర బీసీ సమన్వయ కమిటీ అధ్యక్షులు పూర్ణచంద్రరావు ధర్మవరంలో పర్యటించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుల సంఘాలతో ఆర్ అండ్ బి బంగ్లాలో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసగానిపల్లి కుల్లాయప్ప మాట్లాడుతూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జులై 14 తారీఖున పుట్టపర్తి చలో కలెక్టరేట్ కార్యక్రమం తలపెట్టడం గురించి తెలిసిన విషయమే అయితే మేము చేయాల్సినటువంటి ఆ యొక్క కార్యక్రమాన్ని పోలీసుల ద్వారా రకరకాలుగా కూడా మమ్మల్ని ఇబ్బంది పెడుతూ అడ్డుకోవడం జరిగింది.ఈ నెల14 వ తారీఖున గ్రీవెన్స్ ఉంది గ్రీవెన్స్ లో ప్రజలందరూ కూడా ఇబ్బంది పడతారు. మీరు ఆ యొక్క కార్యక్రమాన్ని విరమించుకోవాలని పోలీసు వారు మమ్మల్ని అడగడంతో మాకు ప్రజా సమస్యలే ముఖ్యం కాబట్టి ప్రజలు ఇబ్బంది పడకూడదు అని ఒకే ఒక కారణంతో మేము మళ్లీ మాకు ఒక డేటు ఇవ్వండి అని కోరాము.మీరు జులై 15 తారీకు పెట్టుకోండి మేము పర్మిషన్ ఇస్తాము అని చెప్పారు. స్వయాన పుట్టపర్తి డి.ఎస్.పి మాకు సమాచారం ఇవ్వడమే కాకుండా స్వయానా మేము కలిసి డీఎస్పీ తో మాట్లాడడం కూడా జరిగింది.మీరు 15వ తారీకు మీ కార్యక్రమం పెట్టుకోండి అని చెప్పడంతో మేము అదే విషయం మా కుల సంఘాలు అన్నిటికి తెలియజేయడం జరిగింది.మళ్లీ వెంటనే 15వ తారీకు కూడా పర్మిషన్ లేదు అని మాకు నో పర్మిషన్ లెటర్ ఇచ్చారు. మాకు ఎందుకు మీరు పర్మిషన్ ఇవ్వలేదని అడగగా డి.ఎస్.పి రకరకాల కారణాలు చెప్తున్నారు. అంటే మావి ప్రజా సమస్యలు కావా మేము ఒక్కటే ఈ మీడియా ముఖంగా తెలియజేసుకునే విన్నపం ప్రజలకు కానీ మేము ఏదైతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనేక అక్రమాల పైన దాడుల పైన నిర్బంధాలపైన మైనార్టీ దాడుల పైన మైనార్టీ బాలికల అత్యాచారాల పైన ఎస్సీ ఎస్టీల దాడుల పైన అనేక అంశాలను తీసుకొని మేము చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ఏర్పాటు చేస్తే ఎందుకు ఇటువంటి ఆలోచన చేస్తా ఉన్నారు.అనేది మేము ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాం అధికారులు ఏ విధంగా ఆలోచన చేస్తా ఉన్నారు. అంటే మా యొక్క ఉద్యమాన్ని నీరు కార్చాలి ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలి.ఈ ఉద్యమం కొనసాకూడదు ప్రజాస్వా మ్యంలో ప్రజలకు ఇచ్చిన హక్కుని బయటికి తెలియజేయకపోతే ఏదైతే జగన్ మోహన్ రెడ్డికి ఏ గతి పట్టిందో అదే గదే మీకు కూడా పట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయి అని హెచ్చరి స్తున్నాం.విజయవాడ బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్రరావు, ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుల్లాయప్ప,బిసి సమన్వయ కమిటీ ఉమ్మడి జిల్లా చైర్మన్ ఎం.ఎస్ ఆదినారాయణ, ఏపీ ఎమ్మార్పీఎస్ కేసగాళ్ల వెంకటేష్, బీసీ సంఘం పట్టణ కార్యదర్శి జంగమన్న,ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మల్యవంతం రాంప్రసాద్,ఎస్సీ జన సంఘం ఏపీ కేవ ఇంచార్జ్ సాకే కుల్లాయప్ప, మరియు తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నైట్ వాచ్ మెన్ జీతాలు చెల్లించాలి...
### ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు....



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.

ప్రభుత్వ పాఠశాలలలో రాత్రిపూట కాపలాదారుగా పని చేస్తున్న నైట్ వాచ్ మెన్ జీతాలు చెల్లించాలని ఏఐటి యుసి జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద నైట్ వాచ్ మెన్ జీతాలు చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ 2023 మే 1న రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఇంటర్నెట్ ద్వారా విద్య అభ్యసించేందుకు ఉపయోగించే కంప్యూటర్ పరికరాలు భద్రపరచడానికి అప్పటి వైసిపి ప్రభుత్వం నైట్ వాచ్ మెన్ నెలకు రూ.6 వేల జీతంతో ప్రమోట్ చేసిందన్నారు. అప్పటినుండి నైట్ వాచ్ మెన్ లు పనిచేస్తున్నారని గౌరవ వేతనం మాత్రం నెలల తరబడి చెల్లించడం లేదని విమర్శించారు. దీంతో వారి కుటుంబాల జీవనం చిన్నాభిన్నం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,జీతం తక్కువ పని ఎక్కువ చేపిస్తూ శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించాలని, నైట్ వాచ్ మెన్ లుగా పనిచేస్తున్న వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం నెలకు రూ.10 వేలు చెల్లించాలని, పని సమయంలో భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు సంచాలకులు అవధానికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ ధర్నాలో కోండ్రు వెంకటేష్,బోయిన జాన్, చవటపల్లి రత్నరాజు,నల్లమిల్లి ఇమ్మానుయేలు, చాంద్ర రవికుమార్,చంటియ్య పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరు బడిలోనే ఉండాలి.
### ఎంపిడివో కె.జ్యోతి.



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

బడి ఈడు కలిగిన ప్రతి ఒక్క విద్యార్థి బడిలోనే ఉండాలంటూ మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె. జ్యోతి అన్నారు. మండల పరిషత్, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం బడి బయట పిల్లల కోసం విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీవో కె. జ్యోతి, ఎంఈఓ 2 నరేంద్ర రాయ్ లు మాట్లాడుతూ డ్రాప్స్ అవుట్ విద్యార్థులలో అవగాహన కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దానిలో భాగంగా విద్యార్థులతో ప్రభుత్వ విద్య ప్రాముఖ్యతను వివరించే నినాదాలతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, బడి విద్యా ప్రాముఖ్యతను నినదిస్తూ ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించిన విజిలెన్స్ అధికారులు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



స్థానిక ఎరువుల,పురుగుమందుల దుకాణాలలో విజిలెన్స్ అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారిణి ఎం. ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా ఏవో ప్రియాంక మాట్లాడుతూ స్థానిక ఎరువుల పురుగుమందుల విత్తన దుకాణాలను మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో ఆకస్మిక తనిఖీలు చేసి, సక్రమ నిర్వహణకు పలు సూచనలు చేసినట్లు చెప్పారు. విత్తనాలు, ఎరువులు పురుగుమందుల విక్రేతలందరూ సరైన లైసెన్సులను కలిగి ఉండాలని, గోదాములను సక్రమమైన రీతిలో నిర్వహించాలని సూచించినట్లు చెప్పారు. తమ లైసెన్స్ కాపీలను దుకాణంలో ప్రదర్శనకు ఉంచాలని, దుకాణంలో నిల్వలను తెలిపే బోర్డును ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని తెలిపినట్లు పేర్కొన్నారు. రైతులకు విక్రయించిన ఎరువులు పురుగు మందులు విత్తనాలకు సరైన బిల్లులను ఇవ్వాలని చెప్పారు. సరైన పత్రాలు లేకుండా వ్యవసాయ ఇన్పుట్స్ను విక్రయించినట్లయితే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఏడీఏ అగ్రికల్చర్ బి. వెంకటేశ్వరరావు, విజిలెన్స్ సిఐ మధుబాబు, తదితరులు పాల్గొన్నట్లు చెప్పారు.

## ఫలించిన ఎమ్మెల్యే రోషన్ కృషి.. ఆడమిల్లి డైవర్షన్ రహదారికి రు. 10 లక్షలు మంజూరు

ప్రజాభూమి, కామవరపుకోట



మండలంలోని ఆడమిల్లి గ్రామంలో ఏలూరు – జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిపై ఆడమిల్లి పంచాయతీ సమీపంలో ఉన్న వంతెన కుంగిపోయిన సంగతి తెలిసిందే. దీంతో ఏలూరు – జంగారెడ్డిగూడెం రహదారిపై భారీ వాహనాలు తిరగలేని పరిస్థితి నెలకొంది. ఆర్ %డ% బీ అధికారులు కూడా ఈ బ్రిడ్జిపై భారీ వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. వెంటనే మండల తెలుగుదేశం నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ఏలూరి హరిరామకృష్ణ ఆధ్వర్యంలో కుంగిపోయిన వంతెన ప్రాంతాన్ని పరిశీలించి ప్రజలు పడుతోన్న ఇబ్బందిని ఎమ్మెల్యే రోషన్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే నియోజకవర్గ పార్టీ నాయకులతో కలిసి సోమవారం కలెక్టర్ వెట్రిసెల్వీని కలిసి నియోజకవర్గంలో రహదారులను మెరుగు పరచాలని కోరడంతో పాటు ఆడమిల్లి బ్రిడ్జి గురించి వివరించారు. వెంటనే మంగళవారం ఆడమిల్లి వద్ద కుంగిపోయిన వంతెన వద్ద డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు టెండర్లు జారీ అయ్యాయి. ఆర్ అండ్ బి అధికారులు బ్రిడ్జి వద్దకు చేరుకొని పరిశీలన అనంతరం టెండర్లను ఖరారు చేశారు. కాంట్రాక్టర్ యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభించారు. ప్రయాణికులు ఏలూరు వెళ్లాలంటే, తాడిచెర్ల, గుండుగోలు గుంట, వెంకట కృష్ణాపురం, వడ్లపట్ల నూతన ఆడమిల్లి చేరుకొని ఏలూరు సాగించవలసిన పరిస్థితి నెలకొంది. వాహనదారులకు, ఇటు ప్రయాణికులకు తీవ్రమైన సమస్యలు తలెత్తాయి. గ్రామాల సందులో నుంచి వెళ్లడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే గంటల తరబడి నిరీక్షించవలసిన పరిస్థితి నెలకొంది. సమస్యపై ఎమ్మెల్యే చాలా వేగంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయడంతో మండల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు నిబంధన పాటించండి వాహనదారులకు ఎస్ఐ హెచ్చరిక

ప్రజా భూమి, కామవరపుకోట

రోడ్డు నిబంధనలను పాటించి సురక్షితమైన ప్రయాణం సాగించాలని తడికలపూడి ఎస్సై చెన్నారావు అన్నారు.రోడ్డు నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కొత్తూరు బస్టాండ్ ఎదురుగా రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. ఆటో రిక్షాలు, మోటార్ సైకిల్ వాహనదారులు, వివిధ వాహనాలు కలిగిన వారికి నిబంధనలతో పాటుగా హెచ్చరికలు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం కూడా వెనకాడ బొమ్మను అన్నారు.ఈ కార్యక్రమంలో మోటార్ సైకిల్ యజమానులు, ఆటో రిక్షాల యజమానులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగుపడిన వైద్యసేవలు.:ఎంపీ పుట్టా మహేష్ కుమార్
### ప్రభుత్వ ఆసుపత్రిలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కేంద్రాన్ని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి సందర్శించిన ఎంపీ..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఇటీవల జరిగిన ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో సమీక్షించిన అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు పడ్డాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కేంద్రాన్ని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం సందర్శించారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందుతున్న సేవలను ఎంపీ అడిగి తెలుసుకున్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధిని విస్మరించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంపై దృష్టి సారించినట్లు ఎంపీ స్పష్టం చేశారు. అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి వీలుగా ఆసుపత్రికి పరికరాలు సమకూరుస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ప్రధానంగా ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో విద్య, వైద్యం పూర్తిస్థాయిలో అందించడానికి తాను వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఎంపీ వెల్లడించారు. తలసేమియా రోగులకు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా చక్కటి సేవలు అందుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు బాగున్నాయని ఎంపీ అభినందించారు. ఆస్పత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ఎంతో కృషి చేస్తున్నారని, ఆయనకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రకటించారు.

## ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు ప్రతీ నియోజకవర్గంలో 50 నుండి 100 ఎకరాల భూమిని గుర్తించండి

### జిల్లా స్థూల ఉత్పత్తిని రెట్టింపు చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి
### - విజన్ యాక్షన్ ప్లాన్ సమీక్షా సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్



ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి

. జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు 50 నుండి 100 ఎకరాల భూమిని వెంటనే గుర్తించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లపై అధికారులతో మంత్రి సమీక్షించారు.జిల్లా కలెక్టర్ సెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), సొంగా రోషన్ కుమార్, మద్దిపాటి వెంకటరాజు, ఎస్పీ కె. పి.ఎస్. కిషోర్, జేసి పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు స్వర్ణాంధ్రఏ2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లను ఏటా 15 వృద్ధిరేటు లక్ష్యంతో జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, వచ్చే సమావేశం నాటికి విజన్ యాక్షన్ ప్లాన్ తుది ప్రణాళికను స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో సిద్ధంచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి, ప్రధాన నగరం విజయవాడ ఏలూరు నగరానికి దగ్గరలో ఉండడం, జాతీయ రహదారి, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండడంతో పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మొగ్గు చూపుతున్నారని, పరిశ్రమల స్థాపనతో స్థానిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, జిల్లా స్థూల ఉత్పత్తి మరింత పెరుగుతుందన్నారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, పోలవరం.కొల్లేరు ప్రాంతాలతో పాటు టెంపుల్ టూరిజం ను కూడా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో 3 ప్రాంతాలలో ఫైవ్ స్టార్ హోటల్స్ నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లా, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో 50 ప్రాంతాలలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నదని, వాటిలో మన రాష్ట్రానికి 3 ప్రాజెక్టులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తున్నామన్నారు. ఏలూరు జిల్లాలో కొల్లేరు ప్రాంతాన్ని పెద్ద పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలో ఉందన్నారు.జిల్లాలోని కొన్ని గ్రామాలలో ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, త్రాగునీరు, అంతరాయం లేని, లో వోల్టేజ్ లేని విద్యుత్ ఆయా ప్రాంతాలకు అందించాలన్నారు. పోలవరం, కైకలూరు,పోలవరం, చింతలపూడి ప్రాంతాలలో రోడ్లు మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఏలూరులో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనా అటవీ శాఖ వారు అభ్యంతరాల కారణంగా చేపట్టలేకపోతున్నారన్నారు. దెందులూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రవాసాంధ్రులు పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. ఈ విషయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ చింతలపూడి నియోజకవర్గంలో పంచాయతీయరాజ్, రహదారులు, భవనాల శాఖకు సంబందించిన రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణాలపై బుధవారం సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఎస్పీ కె.పి .ఎస్. కిషోర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేని ప్రాంతమని ఇటువంటి వాతావరణంలో పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తారన్నారు. అమరావతి, విజయవాడ మన జిల్లాకు దగ్గరగా ఉండడం, ఏలూరు పరిసరాలలో ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు ఉండడంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్నిఏర్పాటుచేసి, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ తో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కల్పించవచ్చున్నారు.డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, ఎం.వి. రమణ, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ యూనిట్ల కార్యాలయాల సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువతకు విజ్ఞానం,ఉపాధి లక్ష్యంగా విజ్ఞాన కేంద్రం

ప్రజాభూమి, బుట్టాయగూడెం,



ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంత యువతకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు విజ్ఞానం,ఉపాధికి తోడ్పడే లక్ష్యంగా ఆదివాసీ విజ్ఞాన కేంద్రం పేరుతో ప్రత్యేక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజాసంఘాల భవనంలో మంగళవారం ఆదివాసీ విజ్ఞాన కేంద్రాన్ని కొవ్వాసు ముక్కయ్య (తండ్రి సూరయ్య) మెమోరియల్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రంథాలయం ప్రారంభ సందర్భంగా కొవ్వాసు ముక్కయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ప్రారంభోత్సవ సభకు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానుద్దేశించి ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం(ఏలూరు) నిర్వాహకులు జి వి ఎల్ నరసింహరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి యు వి ఎన్. మనేంద్రరావులు మాట్లాడుతూ విద్యా సంస్థలలో విద్యతో పాటు మేధావులు రచయితల రచించిన పుస్తకాలు నిరంతరం అధ్యయనం చేయాలని సూచించారు. బడి చదువులతో పాటు ఎప్పటికప్పుడు మారుతున్న సామాజిక పరిస్థితులను తెలుసుకోవాల్చిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన కొవ్వాసు సూర్యప్రకాష్ అమెరికా ఫార్మా రంగంలో ఉద్యోగం చేస్తూ, ఆదివాసీల సంక్షేమానికి సామజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో ఈ లైబ్రరీలోని పుస్తకముల కొరకు 15వేల రూపాయలను సహకారంగా అందించినట్లు చెప్పారు. అనంతరం మండల సర్పంచుల ఛాంబర్ మాజీ అధ్యక్షులు అచ్చియ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వర రావు,ఆదివాసీ గిరిజన సంఘంరాష్ట్ర నాయకులు ఎ అశోక్, జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణలు మాట్లాడుతూ ఆదివాసీ విజ్ఞాన కేంద్రంలో నిత్యం పోటీ పరీక్షల పుస్తకాలు అందు బాటులో ఉంటాయ న్నారు.ఈ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అంశాల ఆధారంగా టీచర్లతో శిక్షణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఆదివాసీ విజ్ఞాన కేంద్రం వేదికగా మరిన్ని సేవా కార్యక్రమాలు చెప్పడతామన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వాసు వెంకటలక్ష్మి, కొవ్వాసు చంద్రశేఖర్, కొవ్వాసు మేరీ కుమారి, ఆదివాసీ గిరిజన సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు నాగేశ్వరావు,సర్పంచులు తెల్లం వెంకాయమ్మ, జోడే సత్యదుర్గాప్రసాద్, సరియం చెల్లయ్య దొర, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మొడియం నాగమణి,ఎస్ టి ఫాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జి.ఫిలిప్, ఐసీబీఎఫ్ కోర్దినేటర్ పి. శేఖర్ బాబు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి యు వెంకటేష్ పాల్గొన్నారు..

## బాబు షూరిటీ, మోసం గ్యారంటీ గ్రామాల్లో తీసుకొని వెళ్ళాలి

ప్రజాభూమి, కామవరపుకోట



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో కామవరపుకోట మండల వైసిపి అధ్యక్షులు రాయింకుల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజు సారథ్యంలో బలోపేతం చేయాలని సూచించారు.పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రభుత్వం చేస్తున్నటువంటి అన్యాయాలను ఎండకట్టాలని తెలియజేశారు.అంతేకాకుండా బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ గ్రామన ప్రతి గడపకి తీసుకుని వెళ్లి ప్రభుత్వం చేస్తున్నటువంటి అన్యాయాలను, ఎన్నికలలో ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజలకు తెలియజేసి ప్రజలను చైతన్యపరిచి ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ మాత్రమే పనిచేస్తుంది అనేటువంటి సందేశాన్ని ఇచ్చేలాగా పనిచేయాలని తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో కంభం విజయరాజు ని చింతలపూడి శాసనసభ్యుడుగా గెలిపించుకుని తీసుకురావాలని కోరారు. అలాగే కామవరపు కోట లో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గ సమన్వయకర్త కంభంవిజయ రాజు నేతృత్వంలో బాగా విజయవంతం చేసి నందుకు సత్యనారాయణ ని అభినందించినట్లు సత్యనారాయణ తెలియజేశారు .అలాగే సదరు కార్యక్రమం కు రాకుండ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్న రాష్ట్ర జిల్లా స్తాయి నాయుకులు విషయం, అలాగే కార్యక్రమం ను ఆటంకాపరచాలని చూసిన కొందరి పార్టీ పెద్దల విషయం చర్చించడం జరిగింది అనంతరం అధ్యక్షులు సత్యనారాయణ జగన్మోహన్ రెడ్డి కి శ్రీ వెంకటేశ్వర స్వామివారి చిత్రపటాన్ని బహుమతిగా ఇచ్చి చిరు సత్కారం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రామన్నపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నార్ని శ్రీనివాసరావు దళిత నాయకులు కుచులపాటి మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్స్ డే వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని సున్నం వారి గూడెం ఆశ్రమ పాఠశాలలో వరల్డ్ యూత్ స్కిల్స్ డే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం ఆవశ్యకత గురించి ప్రధానోపాధ్యాయులు బొర్రా రమేష్ వివరించారు. యువతను భవిష్యత్తుకు సిద్ధం చేయడంలో పొట్టి మరియు సాంకేతిక శిక్షణ యొక్క కీలకపాత్రను గుర్తించడానికి 2014లో జులై 15న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఐ టీ–ఐ టీ ఈ ఎస్ వృత్తి విద్య ఉపాధ్యాయులు నాగబాబు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే వృత్తి విద్య మరియు శిక్షణలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని, యువతకు నైపుణ్యాల అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచాలని, దీనిలో భాగంగా పాఠశాలలో సమగ్ర శిక్షణ వారి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కోర్సు ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను విద్యార్థినిలు పెంచుకోవాలని తెలిపారు. 2025 ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవం థీమ్ గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ నైపుణ్యం ద్వారా యువత సాంద్రీకత కేంద్రీకృతం పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన సాంస్కృతి కార్యక్రమాలు పై పోటీలు నిర్వహించి విజేతలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి సంక్షేమం చంద్రబాబు సంకల్పం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ప్రతి గ్రామానికి మంచి పాలన ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకువెళ్లాలని చంద్రబాబు సంకల్పం, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం బూత్ కన్వీనర్ ముత్యాల భాను ఆధ్వర్యంలో రాజుపేట పంచాయతీ సీతంపేట గ్రామంలో ప్రచార కరపత్రాలు పంచుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వెంటనే ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రాజపేట గ్రామపంచాయతీ 392 కుటుంబాలకు కరపత్రాలు పంచుతూ ప్రచారానికి సీతంపేట గ్రామం వెళ్లడం జరిగిందనీ, కన్వీనర్ కి ఎదురైనా ప్రధాన సమస్యలు ఉచిత గ్యాస్ దీపం పథకం డబ్బులు ఖాతాలో జమ కాలేదని, మంచినీరు ఒక ఇంటికొస్తే మరో ఇంటికి రావడం లేదని, వీధి రోడ్లు మంచిగా లేవని, కొత్త పెన్షన్లు ఎప్పుడు పెడతారని కన్వీనర్కి స్థానికులు తెలిపారు. ఇండియన్ గ్యాస్ వినియోగదారులు చింతూరు పాయింట్ నుండి వంశీ రేఖపల్లి గ్యాస్ పాయింట్ కు బదిలీ చేయవలసిందిగా గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో కోట్ల వాసుదేవరావు, కోట్ల శ్రీను, కోట్ల సుధాకర్, కోట్ల రవికుమార్, కోట్ల రాంబాబు, కోట్ల లక్ష్మణరావు, ముత్యాల నరేష్, పొద్దుల సత్యనారాయణ, కోట్ల రాజ్యం, కన్వీనర్ ముత్యాల భాను, పెట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న సురేష్ పర్ల ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం కు చెందిన ప్రొఫెసర్ డా పి ఉమామహేశ్వరి దేవి నేతృత్వంలో సురేష్ సమర్పిం చిన థీసిస్ శీర్షిక ఏ స్టడీ ఆన్ ఫైనాన్సింగ్ ఛాలెంజెస్ ఆఫ్ మైక్రో,స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్–విత్ రిఫరెన్స్ టు సెలెక్ట్ డిస్ట్రిక్ట్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అనే అంశం పై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు.

## రామచంద్రపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏవో సుధా మాధురి




ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో సుధా మాధురి మాట్లాడుతూ సార్వా సీజన్ ప్రారంభం కావడంతో రైతులందరూ దమ్ములు చేపట్టి నారుమడులు వేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. అలాగే రైతులు విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి పాటించాలని,కౌలు రైతులు తప్పకుండా కౌలు కార్డులు తీసుకోవాలని మరియు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద అందరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాఠంశెట్టి హరికృష్ణ,పి వెంకటలక్ష్మి మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా సూతి బూరయ్య

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా సూతి బూరయ్య ని నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ప్రభుత్వం నుండి ఉత్తరం జారీ చేయబడినట్లుగా మంగళవారం తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాను బూరయ్య పదవులను చేపట్టి పార్టీ అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డారు. ఆయన సేవలను గుర్తించి ఎమ్మెల్యే సత్య ప్రభ ఏలేశ్వరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి చైర్మన్గా నియమించేందుకు కృషి చేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలోకి నడిపిన సూతి బూరయ్యను ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షులుగా నియమించడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్డీఏ కూటమి నాయకులు ఆయనకి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అగ్రస్థానంలో నిలుపుతుందని దానికి తాత్కాణం సొసైటీ అధ్యక్షులుగా బూరయ్యను నియమించడమే నిదర్శనం అన్నారు. అలాగే సొసైటీ సభ్యులుగా నియమించబడ్డ వైభోగుల సుబ్బారావు కొప్పిశెట్టి సూరిబాబులను కూడా పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గంలో మరో ఐదు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు అధ్యక్షులు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



### ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు







ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అధ్యక్షులను సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మాట్లాడుతూ లంపకలోవ సొసైటీ చైర్మన్గా వరుపుల రామకృష్ణను సభ్యులుగా మదినే వెంకన్న దొర కంచుమర్తి సూరిబాబు లను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. వొమ్మంగి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘానికి చైర్మన్ గా సత్యం శెట్టి సీతారామం సభ్యులుగా కొప్పన శ్రీనివాసరావు దేవర రామకృష్ణలను నియమించిందన్నారు. అలాగే ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షులుగా టిడిపి సీనియర్ నాయకుడు సూతి బూరయ్య ఇలియాస్ అప్పలరాజు సభ్యులుగా వైభోగుల సుబ్బారావు కొప్పిశెట్టి సూరిబాబులను ప్రభుత్వం నియమించింది అన్నారు. కత్తిపూడి సొసైటీ అధ్యక్షులుగా జి కృష్ణమూర్తిని సభ్యులుగా శరణం జయ బాబు పాఠం సత్తిబాబు లను ప్రభుత్వం నియమించినట్లు ఎమ్మెల్యే సత్య ప్రభ వెల్లడించారు. వీరందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.




## నేడే సామర్లకోట లో సిపిఐ జిల్లా మహాసభ

### స్మార్ట్ మీటర్లు రద్దు, ఇళ్ల స్థలాల మంజూరు పోరాటానికై ఈ మహాసభల వేదిక... సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కాకినాడ జిల్లా ద్వితీయ మహాసభలు నేటి నుంచి సామర్లకోటలో రైతు భవన్లో జరగనున్నాయిని 16 వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక నీలమ్మ చెరువు గట్టు సత్తమ్మ తల్లి గుడి వద్ద బహిరంగ సభ జరగనుందని అనంతరం ప్రజా ప్రదర్శన ప్రారంభం అవుతుందని విగ్నేశ్వర టాకీస్, మఠం సెంటర్, రైల్వే స్టేషన్ సెంటర్ గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా రైతు భవన్ కు చేరనుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. మంగళవారం సీపీఐ జిల్లా మహాసభల విజయవంతం కావాలని కోరుతూ పెద్దాపురం లో సీపీఐ ప్రచార యాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేగ ప్రభాకర్ సీపీఐ జాతీయ సమితి సభ్యురాలు కామ్రేడ్ దుర్గాభవానిలు హాజరవుతున్నారని ఆయన అన్నారు. ఈ మహాసభ విజయవంతం అవ్వడానికి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని కోరారు స్మార్ట్ మీటర్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని జులై 15 16 తేదీలలో జిల్లా వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు జులై 15 22 వరకు మండలల్లో సదస్సులు జులై 23 నుంచి 29 వరకు ఇంటింటా సంతకాలు సేకరణ జులై 30 ఆగస్టు 4 వరకు వీధి కాలనీ సమావేశాలు ప్రదర్శనలు ఆగస్టు ఐదున విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు జరుగుతాయని మధు ప్రకటించారు. ఈ కార్యక్రమం జయప్రదానికి ముఖ్యంగా మహిళలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ కేశవరపు అప్పలరాజు మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు చింతలపూడి సునీల్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు పి త్రిమూర్తులు ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ మడగల రమణ పెద్దాపురం జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షులు వై రామకృష్ణ, సిపిఐ నాయకులు అర్జున్ రావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో పెద్దిపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెద్దిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖరీఫ్ సీజన్లో నాట్లు వేసుకొనే ముందు దమ్ములో మొదటగా పొటాష్ మరియు సూపర్ ఎరువులు వేసుకోవాలని రైతులకు ఏవో జోకా అమృత తెలియచేశారు. రైతులకు 80% సబ్సిడీ మీద డ్రోన్స్ అందుబాటులో ఉన్నాయని రైతు వాటా కింద రూ.2 లక్షలు కడితే పొందవచ్చునని ఏడిఏ శ్రీనివాస్ రైతులకు తెలియజేశారు. అలాగే కౌలు రైతులు సిసిఆర్సి కార్డ్స్ రెవెన్యూ డిపార్ట్మెంట్ ద్వారా పొంది వ్యవసాయ శాఖ వివిధ రాయితీ లు పొందవచ్చునని తెలిపారు. అలాగే పంట పొలాల గట్లపై అంతర పంటగా కంది వేసుకోవడం వలన అధిక ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. మండల ఉద్యాన అధికారి కె.దివ్యశ్రీ కొత్తగా ఆయిల్ పామ్ మొక్కలు నాటుకోవడం గురించి,డ్రిప్ ఇరిగేషన్ గురించి,వాటికి ప్రభుత్వం అందిస్తున రాయితీ గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట డివిజన్ శ్రీనివాస్,గ్రామ ఉద్యాన సహాయకులు చక్రవర్తుల గణేష్, గ్రామ నాయకులు,పెద్ద ఎత్తున రైతులు,వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ,జెడ్బిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.




## గండేపల్లి లో సాధారణ సర్వసభ సమావేశం

ప్రజా భూమి గండేపల్లి.




గండేపల్లి మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు చలగళ్ల పద్మనాభుడు(దొరబాబు) అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశములో వ్యవసాయం, విద్య, వైద్యం, రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా,గృహ నిర్మాణం,ఉపాధి హామీ పథకం,డిఆర్డిఏ,ఐసీడీఎస్ , హార్టికల్చర్,ఏపీ ట్రాన్స్ కో,వెటర్నరీ తదితర ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన సమస్యలు లేదా అవసరాలు ఏమైనా ఉంటే మండల పరిషత్ దృష్టికి తీసుకు వస్తే స్థానిక శాసనసభ్యుల వారి సహకారంతో జిల్లా స్థాయి అభివృద్ధి సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సభ్యులు వారి సమస్యలను వివరించగా సంబంధిత శాఖల అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలియజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కర్రి చంద్రరావు పి 4 పథకం లో భాగంగా బంగారు కుటుంబాల దత్తత గురించి సభ్యులకు వివరించారు. తదుపరి సభ్యులందరినీ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవలసినది గా కోరియున్నారు. ఈ సమావేశంలో మండల తహాశిల్దార్ ఆర్ శ్రీనివాస్,ఎంపీటీసీలు, సర్పంచులు ,అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిడదవోలు ఆర్వోబి పనులను పరిశీలించి కలెక్టర్ :దారవరం రైతుల వినతి నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన

### - కలెక్టర్ పి ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల నేపథ్యం లో పంట పొలాలు ముంపుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. ఎక్సపెర్ట్ కమిటి క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, రైతులకి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రతిపాదించిన అంశాలపై నివేదిక అందచేయాలన్నారు. మంగళవారం నిడదవోలు ఆర్వోబి పనులను క్షేత్ర స్థాయిలో రెవిన్యూ, ఆర అండ్ బి , ఇరిగేషన్ అధికారులతో కలిసి కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి సూచనలు చేస్తూ, నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసే క్రమంలో రైతులు వెల్లడి చేస్తున్న అభ్యంతరాలకు సహేతుకమైన పరిష్కార మార్గం చూపాలన్నారు. నిర్మాణ పనులు వలన దారవరం గ్రామము నకు చెందిన రైతుల పంట పొలాలు ముంపుకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈ వంతెన నిర్మాణం వలన రైతులు నష్టపోతారన్న అపోహ కారణం అన్నారు. రైతులకి మేలు చేసే క్రమంలో, భూ సమతుల్యత, ఎత్తు పల్లాలను గుర్తించి, తగిన నివేదిక అందచేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి ఎర్ర కాలువ వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రమాదం నేపథ్యం లో పరిష్కారం కోసం అధికారులు ఇచ్చే సూచన లను అనుసరించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యాల్సి ఉంటుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నిపుణుల బృందం, ఆర్డీవో , రైల్వే ఇంజనీరు , ఎస్.ఈ. ఇరిగేషన్ , జిల్లా వ్యవసాయ అధికారిలతో కలిసి మరోసారి వాస్తవ పరిస్థితిని అంచనా వేయాల్సి ఉందన్నారు. ఆర్ వో బి నిర్మాణం వలన ఈ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉందని, అదే సమయంలో రైతుల పంట పొలాలు ముంపుకు గురికాకుండా తగిన విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఈ ఈ (ఆర్ అండ్ బి) రూప్ కుమార్, డి ఈ – బి. వెంకట రమణ, నిడదవోలు తాహాసిల్దార్ బి. నాగరాజు నాయక్, చాగల్లు తహాసీల్దార్ ఎమ్ . మెరికమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈదరపల్లి వంతెన వద్ద అభివృద్ధికి కార్యాచరణ: కలెక్టర్

ప్రజా భూమి అమలాపురం



అమలాపురం లోనిఈదరపల్లి వంతెన ఎగువన దిగువన ఉన్న జంక్షన్ల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవా రం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు మున్సిపల్ ఆర్ అండ్ బి రెవెన్యూ ఏపీ ఈడీసీఎల్ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి ఇటీవల ఆధునికరించిన ఈదరపల్లి వంతెన ఎగువ దిగువ జంక్షన్ లను అభివృద్ధి పరిచి మున్సిపల్ శాఖల సమన్వయంతో సుంద రీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. ఎగువ దిగువ జంక్షన్లో అభివృద్ధికి అధికారుల సమన్వయంతో పాటుపడాలని సూచిం చారు మ్యాప్ ఆధారంగా పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా సుందరీ కరణ పనులను పర్యవేక్షిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి ఆర్డిఓ కే మాధవి,ఏపీఈడీసీఎల్ ఎస్సీ రాజకుమారి ఆర్ అండ్ బి ఎస్సీ రాము తదితరులు పాల్గొన్నారు.

## భట్నవిల్లి సొసైటీ అధ్యక్షులుగా నామాడి వెంకట్

ప్రజాభూమి, అమలాపురం



అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి సొసైటీ అధ్యక్షులుగా నామాడి వెంకట్రావు మంగళవారం ప్రమాణ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు హాజరయ్యారు. డైరెక్టర్ లుగా కొలిశెట్టి జయరావు మండలిక సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. వీరిచే ఆనందరావు ప్రమాణస్వీకారంచేయించారు. ఈ సందర్భంగా నామాడి వెంకట్రావు కు డైరెక్టర్ లకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికీ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు మాజీ జడ్పీటీసీ అధికారి జయ వెంకటలక్ష్మి మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు,దంతులూరి వాసురాజు,మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు గ్రామ కమిటీ అధ్యక్షులు మండలిక సుబ్రహ్మణ్య శర్మ ప్రధాన కార్యదర్శి నామాడి తారక్ కటికిదల లక్ష్మణస్వామి (పండు) దాకారపు భీమేశ్వరరావు కాట్రూ శ్రీనివాస్ కడిద వెంకటరావు ర్యాలీ లోవరాజు పుణ్యమంతుల వెంకటేశ్వరరావు మెట్టి ప్రసాద్ జల్లి బాబ్జి కటికిదల బాలకృష్ణ పండు సత్యనారాయణ నామాడి శ్రీనివాసరావు దాకారపు బాలాజీ పుణ్యమంతుల రమేష్ దునబోయిన ప్రసాద్ అప్పారి సాగర్ నేదునూరి బాలయ్య ర్యాలీ వాసు కొల్లి వెంకటరమణ తోత్తరమూడి బంగారయ్య నామడి భాస్కరావు నామాడి సోమరాజు నామాడి రమేష్ శెట్టిబత్తుల శ్రీను నామాడి శివ గిడ్ల చంటి జీనిపే వెంకట్ దాకారపు ప్రభాకరావు దాకారపు కిరణ్ పెనుమాల ప్రవీణ్ కుమార్ జీనిపే అప్పు గుత్తాల సాయిరామ్ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి
రాజమహేంద్రవరం





రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయం నందు పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులు ముగ్గురికి కారుణ్య నియామకాల పత్రాలు ఇస్తూ జిల్లా కలెక్టర్, కమిషనర్( ఎఫ్ఏసి) పి.ప్రశాంతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముగ్గురిలో ఇద్దరికి జూనియర్ అసిస్టెంట్, ఒకరికి పబ్లిక్ హెల్త్ వర్కర్ గా కారుణ్య నియామక పత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఉద్యోగం పొందిన అభ్యర్థులు క్రమశిక్షణతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. సీనియర్ల వద్ద పని మెళుకువలు నేర్చుకుని సంస్థ పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. అదేవిధంగా అంకితభావంతో అప్పగించిన విధులు నిర్వర్తించి, తాము పనిచేస్తున్న శాఖల అధికారుల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో అడిషినల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఆఫీస్ మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

## దివ్యశ్రీకి కూచిపూడిలో రాష్ట్ర ప్రథమ స్థానం: నేతాజీ విద్యార్థి ప్రతిభ.

ప్రజా భూమి చెముడులంక/ ఆలమూరు



విశాఖపట్నం నాట్యరవళి సంగీత, నృత్య అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన 36వ ఆలిండియా క్లాసికల్ అండ్ ఫోక్ డ్యాన్స్ పోటీల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక నేతాజీ పాఠశాలలో 7వ తరగతి చదువుచున్న గుండుబోగుల దివ్యశ్రీ చిన్న వయస్సులో కూచిపూడిలో మంచి ప్రతిభ కనబరచి ప్రేక్షకులను అబ్బురపరచడంతో రాష్ట్ర ప్రథమస్థానం కైవసం చేసుకుంది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో నేతాజీ పాఠశాల కరస్పాండెం తుమ్మ శ్రీనివాసు, ప్రిన్సిపాల్ టి. అరుణ, దూలం స్వామి, సిద్ధి రెడ్డి సూరిబాబు, మద్దూరి ప్రసాద్, రాజశేఖర్, పోలావతి, సుంకర దుర్గ, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## మెడిటేషన్ ఫర్ నేషన్ వారోత్సవాల్లో భాగంగా కొత్తపేటలో సీనియర్ సివిల్ జడ్జ్ ఏ సాయి కుమారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంజిల్లా న్యాయాధికారి సంస్థ రాజమండ్రి వారి ఆదేశాల మేరకు మెడిటేషన్ ఫర్ నేషన్ వారోత్సవాల్లో భాగంగా కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జ్ చైర్ పర్సన్ ఎ.సాయి కుమారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. కొత్తపేట కమ్మిరెడ్డి పాలెం జంక్షన్ నుండి బస్టాండ్ వరకు మరల కోర్టు వరకు కాలినడకన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి సాయి కమారి మాట్లాడుతూ మధ్య వర్తిత్వం ద్వారా స్నేహపూర్వకంగా కేసులు పరిష్కారం చేసుకోవడం వల్ల సమయం ధనం ఆదా అవడంతోపాటు సమస్య సత్వరమే పరిష్కారం అవుతుంది అన్నారు ఈనెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు మధ్య వర్తిత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కోర్టు ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు ద్వారా మధ్యవర్తిత్వం గురించి అవగాహన చేస్తున్నామన్నారు.పెండింగ్ లో ఉన్న క్రిమినల్ సివిల్ కేసులను మరియు మోటారు వాహనాల కేసులను మధ్యవర్తిత్వం ద్వారా కక్షిధారులు పరిష్కరించుకోవచ్చు అన్నారు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు దీనికి సంబంధించి ఐదుగురు న్యాయవాదులు కు శిక్షణ ఇచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతల మోహన్ రావు, కె.వెంకటరెడ్డి, ఏపీపీ, జి.పి నాయుడు .ఏ.జి.పి, బండారు రామకృష్ణ, బార్ సెక్రెటరీ, ఏ.టి.ప్రభాకరరావు, అల్లు భాస్కరరావు, పి దొరబాబు, టీ.ఎం.కే. శర్మ, డి.బాలప్రతాప్, వై.ఆదినారాయణ, టీ. ఎస్. సత్యమోహన్ జి.ప్రసాద్, వై. వెంకటేశ్వరరావు, ఎస్వి.జి రెడ్డి, ఎస్. వెంకటేశ్వరరావు, పి.సత్యనారాయణ మరియు పోలీస్ సిబ్బంది కోర్టు సిబ్బంది పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## దిండి, ఆత్రేయపుర, అంతర్వేది బీచ్ మెరుగుపరిచేందుకు టెండర్లు :కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం

దిండి ఆత్రేయపురం అంత ర్వేది బీచ్ అడ్వెంచర్ వాటర్ స్పోర్ట్స్ ఫెసిలిటీ సౌకర్యాలను మెరుగుప రిచేందుకు ఆరు పాయింట్లు గుర్తించి టెండర్లు పిలవడం జరిగిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు పర్యాటక రంగ అభివృద్ధి అధికారులు ఆరు బోటింగ్ పాయింట్లకు సంబంధిం చిన ఏజెన్సీల ప్రతినిధు లతో జిల్లా కలెక్టర్ సమా వేశం నిర్వహించి ఇటీవల రూపొందించి సమర్పిం చిన సమగ్ర ప్రతిపాదనల పై సమీక్షించారు వశిష్ట గోదావరి నది బంగాళా ఖాతంలో కలిసే ప్రత్యేక మైన నదీముఖ ద్వారం వద్ద బోటింగ్ స్పోర్ట్స్ నిర్వ హించడం ద్వారా పర్యా టకపరంగా ఆదాయాన్ని గణనీయంగా ఆర్జించేందు కు అవకాశాలు మెండుగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అంత ర్వేది ఏటా వేలాది మంది యాత్రికులను ఆకర్షిస్తుం దని అయితే, పర్యాటక మౌలిక సదుపాయాలు ఇంతవరకు అభివృద్ధి చెందలేదన్నారు.గౌతమి గోదావరి,వశిష్ట గోదావరి నదుల శాఖలు కాటన్ బ్యారేజీ వద్ద ఉద్భవించి కోనసీమ జిల్లా గుండా ప్రవహించి చివరకు బంగాళాఖాతం సముద్రం లోనికి ప్రవేశిస్తున్నాయ



న్నారు .కాటన్ బ్యారేజీ భాగంలోని బొబ్బర్లంక హెడ్ లాక్ల నుండి ప్రారం భమై ప్రధాన కాలువ బొబ్బర్లంక నుండి ఆత్రేయ పురం మండలంలోని లొల్ల వరకు దాదాపు 13 కి.మీ పొడవునా ప్రవహిస్తుంద న్నారు. లోల్లా విలేజ్ వద్ద మూల విభజన ఒక అద్భు తమైన పురాతన నిర్మా ణాన్ని సూచిస్తుందన్నారు, గొప్ప దృశ్యాలతో కూడిన అద్భుతమైన ప్రదేశం లోల్ల లాకులకు అత్యంత సమీ పంలో ఉన్న ప్రతిష్టాత్మక మైన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని యాత్రికులు సందర్శించి ప్రకృతిని ఆస్వాదిస్తార న్నారు లోల్ల లాకులు చిన్న ద్వీపాలు, కాలువలు, లాకులు, కొబ్బరి చెట్లు మొదలైనవి కలిగి ఉంటా యనీ, పర్యాటకులు స్పీడ్ బోట్లు, ఫుడ్ కోర్టులు, బోటింగ్ స్పోర్ట్స్ అనువుగా తీర్చిది ద్దాలన్నారు. ప్రాజెక్ట్ మొత్తంగా పరిశ్రమ యొక్క పరిధి, సాధ్యతను మరియు ప్రధానంగా ఆర్థిక, సాంకేతిక మరియు మార్కెట్ విలు వలను భూ సేకరణ అంచ నాలనుగుర్తించేం దుకు ఈనెల 18వ తేదీన క్షేత్రస్థాయిలో పర్యటించి సామాజిక-ఆర్థిక ప్రభా వాన్ని క్షుణ్ణంగా విచారిం చడం జరుగుతుందన్నారు పర్యాటక అనుభవాలలో అత్యున్నత భద్రత నాణ్యతా ప్రమాణా లను నిర్ధారించి,స్థానిక సాంస్కృతిక పర్యాటకాన్ని స్థిరంగా ప్రోత్సహించడం. సజావుగా కార్యకలాపాలు పర్యాటక నిబంధ నలకు అనుగుణంగా కేంద్రీకృత టికెటింగ్ మరియు నిర్వ హణ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం కోనసీమ ప్రాంత పర్యా టక ఆర్థిక వ్యవస్థను బలో పేతం చేస్తుందన్నారు, సురక్షితమైన ఆనందించద గిన జల రవాణాను సులభ తరం చేస్తుందన్నారు వశిష్ట గోదావరి నది సంగమం వద్ద ఉన్న అంతర్వేది బీచ్ వద్ద సమగ్ర సాహస జల క్రీడా సౌక ర్యాన్ని అభివృద్ధి అభివృ ద్ధికి ఈ ప్రాజెక్టు దోహదప డుతుందన్నారు గోదావరి- కోనసీమ టూరిజం సర్క్యూట్లో ఆర్థిక ప్రోత్సా హాన్ని సృష్టిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషా ంతి, పర్యాటక శాఖ ఆర్డి పవన్ కుమార్, బోటింగ్ అధికారి గంగ బాబు, జిల్లా పర్యాటక అధికారి అన్వర్ ఏజెన్సీలు ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యలపై జిఎం శ్రీవాస్తవతో ఎంపీ పురందేశ్వరి భేటీ

ప్రజా భూమి ప్రతినిధిసికింద్రాబాద్/ రాజమహేంద్రవరం

రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం సికింద్రాబాద్లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను కలిసి, నియోజక వర్గ పరిధిలోని రైలు అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు.

రైల్వే అధికారులు, అలాగే రైల్వే యూనియన్ నాయకుడు ఉన్ని కృష్ణన్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, కొవ్వూరు మున్సిపాలిటీ బిజెపి కౌన్సిలర్ పిఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజమండ్రి ప్రధాన రైల్వే స్టేషన్ అభివృద్ధికి 271 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఆరు మాసాలు కావస్తున్నా, ఇంకా టెండర్లు పిలవలేదని జీఎం దృష్టికి ఎంపీ పురందేశ్వరి తీసుకొచ్చారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని 2027లో గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. రెండు మూడు రోజుల్లో టెండర్లు పిలిచి, మొదటి దశ పనులు వెంటనే ప్రారంభిస్తామని జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తెలియ చేశారు.

గోదావరి స్టేషన్, కొవ్వూరు స్టేషన్లలో టాయ్ లెట్స్, వంటి సౌకర్యాలు మెరుగు పరచాలని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పుష్కరాలలోగానే ఆయా పనులు పూర్తిచేయాలని ఎంపీ పురందేశ్వరి కోరారు. కరోనాకు ముందు వరకు కొవ్వూరు రైల్వే స్టేషన్ లో 18 రైళ్లు ఆగేవని, ఇప్పుడు 8 రైళ్లు మాత్రమే ఆగుతున్నాయన్నారు. ముఖ్యంగా చెన్నై, తిరుపతి వెళ్ళడానికి కూడా రైళ్లు ఆగడం లేదని, సింహాద్రి ఎక్స్ ప్రెస్ కూడా ఆపడం లేదని ఎంపీ పురందేశ్వరి ప్రస్తావించారు. ప్రజలకు ఉపయోగపడే ముఖ్యమైన తిరుమల, సర్కారు, సింహాద్రి ఎక్స్ ప్రెస్ వంటి రైళ్లన్నీ ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కరోనా ముందు



రాజమండ్రి నుంచి తణుకు, భీమవరం, నరసాపురం వరకు ప్యాసింజర్ రైళ్లు ఉండేవని, కరోనా సమయంలో వీటిని ఆపేశారని, వాటిని పునరుద్ధరించాలని ఎంపీ పురందేశ్వరి కోరారు. కరోనా తర్వాత పునరుద్ధరించాలని చూసినప్పటికీ రాజమండ్రి నాల్గవ ఫ్లాట్ ఫారం పనుల కారణంగా నిడదవోలు నుంచి వెళుతున్నాయని అయితే రాజమండ్రి నుంచి యధావిధిగా మూడు ప్యాసింజర్ రైళ్లు పునరుద్ధరించాలని కోరారు. దీనివలని విద్యార్థులకు, ప్రయాణికులకు ఈ రైళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎంపీ పురందేశ్వరి వివరించగా జీఎం సానుకూలంగా స్పందించారు.

నిడదవోలు జంక్షన్ లో రూ 150 కోట్లతో ఎలక్ట్రిఫికేషన్ పనులు, ఫ్లాట్ ఫారం 4, 5 పనులు కూడా పూర్తయి నప్పటికీ మెయిన్ లైన్ లో కలపడానికి అవసరమైన ఆరు కోట్ల రూపాయలు విడుదల చేసి పనులు పూర్తిచేయాలని ఎంపీ పురందేశ్వరి కోరారు. కొవ్వూరు -భద్రాచలం రైల్వే ప్రాజెక్ట్ 40 ఏళ్లుగా పెండింగ్ లో ఉండడం, సర్వే జరిగినప్పటికీ పనులు పూర్తవ్వలేదన్న విషయాన్ని ఎంపీ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం వాటా ఇవ్వాల్సి ఉందని, తెలంగాణ ప్రభుత్వం ఇవ్వడం వలన సత్తుపల్లి వరకు చేశామని, ఎపి ప్రభుత్వం కూడా ఇస్తే పూర్తిచేస్తామని జీఎం వివరణ ఇచ్చారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ప్రయోజనం
## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట

ఆదాయం వచ్చే వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో సర్వే సాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, జిల్లా ఉద్యానవనశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం
ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మెగా మేళాకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో వంట నూనెల వినియోగం పెరగడంతో విదేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సాహానికి చర్యలు చేపట్టిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత జిల్లా కావడంతో పాటు ఇటువంటి భారీ పరిశ్రమలు లేవన్నారు. సాంప్రదాయ పంటలైన వరి,అరటి పంటలకు ఆదాయం తగ్గిపోవడంతో పాటు తరచూ ప్రకృతి వైపరీత్యాలకు లోనై రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ సందర్భంలో ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోని మార్కెటింగ్ సమస్యలేని ఆయిల్ ఫామ్ సాగు రైతులకు మేలు చేస్తుందన్నారు.



రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే వాణిజ్య పంటల సాగుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు కోసం ఎకరానికి సుమారు 50 వేల రూపాయలు రాయితీలు ప్రభుత్వ అందిస్తుందన్నారు. తోటలో అంతరపంటల సాగుకు అవకాశం ఉంటుందన్నారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని వ్యాఖ్యానించారు. మొక్క నాటిన నాలుగో ఏడాది నుంచే ఉత్పత్తి మొదలై 30 ఏళ్ల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని కోరారు. అంతర పంటలతో కలిపి ఆయిల్ ఫామ్ సాగు వల్ల ఎకరాకు సుమారు రెండు లక్షల వరకు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ సర్వే ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కేజే ప్రభాకర్ రావు, వానపల్లి సర్పంచ్ పల్లి భీమారావు, నాయకులు కార్యకర్తలు మరియు సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.

## ఆప్కో మెగా సేల్స్ ఎగ్జిబిషన్ చేనేత వస్త్రాలపై 30 శాతం నుంచి 67 శాతం వరకు ప్రత్యేక తగ్గింపు

### భారతీయ సంప్రదాయ, సాంస్కృతిక సనాతన చేనేత వస్త్రాలను ధరించండి, ఆరోగ్యంగా ఉండండి
### ఆషాఢ డిస్కౌంట్ సేల్ కౌంటర్ ను ప్రారంభం
### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



ప్రజా ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆషాడం, శ్రావణమాసం సందర్భంగా ఆప్కో మెగా సేల్స్ ఎగ్జిబిషన్ ను లాలాచెరువు ఆప్కో విక్రయ కేంద్రంలో మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ వస్త్రాలలో ఒకటైన చేనేత వస్త్రాలను తయారు చేయడం ద్వారా అనేకమంది చేనేత కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించి చేనేత వారి అభివృద్ధికి పాటు పడాలని తెలియజేశారు. చేనేత వస్త్రాలు అయినా చీరలు, టవల్స్, దుప్పట్లు, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేసి తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. చేనేత వస్త్రాలు ఎంతో మృదువుగా ఉంటాయని శరీరానికి హాయిని కలిగించడమే కాక ఆరోగ్యంగా ఉండుటకు దోహదపడుతుందని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. చేనేత వస్త్రాల ప్రత్యేక



ఎగ్జిబిషన్ స్టాల్స్ ప్రారంభించిన అనంతరం చేనేత వస్త్రాలను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ నందు రాజమండ్రి, బందరు, వెంకటగిరి, మాధవరం, చీరాల, ఉప్పాడ చీరలు, షర్టింగ్, దోవతులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ మొదలగు చేనేత వస్త్రాలు లభిస్తాయని వీటన్నిటిపై 30 % నుంచి 67% వరకు ప్రత్యేక తగ్గింపు ఎంపిక చేసిన వస్త్రాలు పై ఇవ్వటం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి చేనేత వస్త్ర పరిశ్రమలు ప్రోత్సాహానికి దోహద పడాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా చేనేత కార్మికులను ఆదరించగలమని కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. వస్త్ర ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసి నదిగా ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. భారత ప్రభుత్వం చేపట్టిన చేనేత బ్రాండింగ్ కోసం ప్రామాణికతను నిర్ధారించుకోని,ఉత్పత్తి నిజంగా చేతితో నేసినదేనా ఇతర ప్రమాణాలకు అనుగుణంగా ఉందా అని ప్రభుత్వం ధృవీకరించిన తరువాతే మార్కెట్లోకి విక్రయాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చేనేత బ్రాండ్ సాధారణంగా ఉత్పత్తిపై లేబుల్ లేదా ట్యాగ్గా జత చేయబడు తుందన్నారు. భారత దేశ సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా చీరలు, కుర్తాలు, శాలువాలు, లుంగీలు, ఫ్యాషన్ ఉప కరణాలు మొదలైన అనేక సాంప్రదాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఆప్కో మండల వాణిజ్య అధికారి బి. హరి ప్రసాద్ రావు, సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాభూమి



# బద్వేల్ ఇంచార్జ్ రితీష్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల



బద్వే నియోజవర్గం ఇన్చార్జి రితీష్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం కాశినాయన మండలంలోని మిద్దెల, బాలయ్య పల్లె గ్రామానికి చెందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రితిష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బద్వేల్ నియోజకవర్గం లోని ఎంతోమందికి వైద్య రిత్య రిలీఫ్ ఫండ్ చాలావరకు సద్వినియోగ పడిందని అర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండలం తెలుగుదేశం నాయకులు బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోలిరెడ్డి, కృష్ణారెడ్డి, జయరామిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలకు వేదిక అవుతున్న ఆంధ్రప్రదేశ్

## - రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్

ప్రజాభూమి, వేంపల్లె



రాజధాని అమరావతిలో, బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (బిట్స్) ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించిన కుమార మంగళం బిర్లా రూ. 2 వేల కోట్ల పెట్టుబడితో, డిజిటల్ ఫస్ట్ ఆపరేషన్స్ తో, ఏఐ, ఐఓటి ఇంటిగ్రేట్ చేసి క్యాంపస్ నిర్మిస్తున్నట్టు చెప్పారని. 7000 మంది విద్యార్థులు చదువుకునే విధంగా క్యాంపస్ నిర్మిస్తున్నారని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య విలువ తెలిసిన విద్యా మంత్రి నారా లోకేష్ ఒక యజ్ఞంగా చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయని విద్యాలయాలు విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడే లా తీర్చిదిద్దారని, రుచి, శుభ్రత, పోషక విలువలున్న భోజనం చేస్తున్న విద్యార్థులు మధ్యాహ్నం బడిలోనే భోంచేస్తున్నారని కార్పొరేట్ విద్యా సంస్థల్ని తలదన్నేలా ఉన్న యూనిఫాం, బూట్లు, బెల్టు, బ్యాగు, పుస్తకాలతో ప్రభుత్వ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో చదువుల్లో పోటీపడతామంటున్నారని తెలిపారు. విద్యార్థుల శారీరక - మానసిక, ఆరోగ్యానికి ఆటపాటలు, ఎన్సీసీ స్కూళ్లలో అందుబాటులోకి తెచ్చారని, రాష్ట్రంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలి

ప్రజాభూమి, పులివెందుల



కడప జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్ లో ఇరవై ఐదు మందికి ఉచిత విద్య అందించాలి అని ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సి.దినేష్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్నటు వంటి ప్రైవేట్ స్కూల్స్,కార్పొరేట్ స్కూల్స్ విద్యా ర్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి ఫీజుల రూపం లో వాళ్ళ రక్తాలు తాగుతున్నాయి అని,లక్షలు లక్షలు ఫీజులు వసూల్ చేస్తున్న ఈ స్కూల్స్ లో ఇరవై ఐదు మందికి ఉచిత విద్య అందించలేదు? ప్రైవేట్ స్కూల్స్,కార్పొరేట్ స్కూల్స్ లో క్వాలిఫైడ్ టీచర్స్ లేరన్నారు.పదవ తరగతి పాస్, టి.టి. సి, ఇంటర్మీ డియట్ చదివిన వాళ్ళని పెట్టుకొని చదువులు చెప్పిస్తున్నారన్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకో వడానికి సరైన ప్లే గ్రౌండ్ కూడా లేవన్నారు.ప్రతి ప్రైవేట్ స్కూల్స్, కార్పొరేట్ స్కూల్స్ లో ఇరవై ఐదు మందికి ఉచిత విద్య అందించాలని అధికా రులకు తెలియజేసినప్పటికీ ఎటువంటి ప్రయోజ నం లేదన్నారు.ఈ విషయం పైన ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని దినేష్ కుమార్ డిమాండ్ చేశారు.

# ప్రధమ చికిత్స పై సర్టిఫికెట్ కోర్సు ముగింపు కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జువాలజీ డిపార్ట్మెంట్ ,కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత ఆధ్వర్యంలో ప్రధమ చికిత్స పై సర్టిఫి కెట్ కోర్సు ముగింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి ప్రధమ చికిత్స చాలా అవసరము, చిన్న చిన్న గాయాలకు, సాధారణ శరీర రుగ్మతలకు,నిపుణుల వైద్యం అందే వరకు తాత్కాలికంగా చేయు ఉపయుక్త కరమైన ప్రధమ చికిత్స నేర్చుకోవడం అవసరమని తెలియజేశారు. డాక్టర్ సి.బాల నారాయణ మాట్లా డుతూ ప్రధమ చికిత్స వలన ప్రాణాలు నిలుపు వచ్చు,రక్తం పోకుండా ఆపడం, కృత్రిమ శ్వాస అందించడం, కట్లు కట్టడం చేసి ప్రాణాలు నిలపా లని తెలియచేశారు .డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడు తూ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి, మంటల లో చిక్కుకున్న వారికి,పాము కాటుకు గురైనప్పు డు,రక్తము అధికంగా పోతున్న సమయాలలో, ఆత్మహత్య ప్రయత్నంలో ఉన్నవారికి ప్రధమ చికిత్స అందించి కాపాడడం చాలా అవసరమని వివరించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జువాలజీ అధ్యాపకులు జనార్ధన. ప్రవళిక పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించాలి : మున్సిపల్ కమిషనర్ రాముడు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందులపట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జోజీ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప ల ఆధ్వర్యంలో పర్యావరణం పట్ల అవగాహన సదస్సు మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల మున్సిపల్ కమీషనర్ రాముడు హాజరై పర్యావరణం పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం రాబోయే రోజుల్లో అనేక సమస్య లను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తొందరలో పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ వాడకని నిషేధానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల మనం పర్యావరణాన్ని ఏ విధంగా ఇబ్బంది పెడుతున్న మో , వాటి వల్ల వచ్చే రోగాల , నష్టాల గురించి వివరించారు. వాటి స్థానం లో జూట్, పేపర్ వంటి పదార్థాలను వాడాలని వివరించారు. అంతకుముం దుగా ఆయనను దుశ్యాలవతో సత్కరించారు.ఈ కార్యక్రమంలోకళాశాల ఎన్.ఎస్.ఎస్ - కో ఆర్డినే టర్ కళ్యాణి రెడ్డి, దేవిరెడ్డి హిమజ , కళాశాల సిబ్బంది, విద్యార్థులు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల



పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలంలో కమ్మవారిపల్లి గ్రామనివాసి, రంగసముద్రం చెరువు నీటి సంఘం అధ్యక్షుడు చెరుకూరి వీరచెంద్రాయుడు భూ ఆక్రమణపై సమగ్రమైన విచారణ చేపట్టాలని వైస్సార్సీపి జిల్లా కార్య దర్శి చాపాటి లక్ష్మినారాయణరెడ్డి తహ శీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లరూపాయలతో కాంట్రాక్ట్ పనులు చేసే క్లాస్ -1 కాంట్రాక్టర్ తెల్లరేషన్ కార్డు లేని చెరుకూరి వీర చెంద్రాయుడు కీ 2017లో ఎలా డికేటి పట్టా మంజూరు చేశారని ప్రశ్నించారు. రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 75 లో విస్తీర్ణం 3.22 ఎకరాలు డికేటి పట్టాభూమి వారికీ ఎలా సంక్రమించిందన్నారు. సర్వె నెంబర్ 62 లో 0.80 సెంట్లు. సర్వేనెంబర్ 63లో3.50 ఎకరాలు 2012 నుంచి 2019 సంవత్సరం వరకు చెరుకూరి చెన్న కృష్ణయ్య తండ్రి చెన్న కేశవులు పేరుతోఆన్ లైన్, అడంగల్, 1బి,వెబ్ ల్యాండ్ నందునమోదై ఉంది 2019 లో చాటకొండు నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో ఆన్ లైన్ నందు నమోదైంది.2019 నుండి 2021 లో 2021 లో చాటకొండు నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో ఎన్ఒసి కాపీలు కలెక్టర్ ఆర్డర్ మేరకు రిలీజ్ కావ డం,బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిష్టర్ చేయడం జరిగిందన్నారు. కానీఆర్మీ రిజర్వేషన్ పట్టా ఎన్ఓసి చేయా లంటే పది సంవత్సరముల అనుభవం ఉండిఉండాలి. ఇది ఎలా సాద్యం.దీనిపై సమగ్ర విచారణ చేసి దోషులపై పొలిసు చర్యలు తీసుకోవాల న్నారు.సర్వే నెంబర్ 136-5 లో విస్తీర్ణం 5-00 ఎకరాలు సి. నాగరాజు తండ్రి సూరయ్య పేరుతో ఆన్ లైన్ వెబ్ ల్యాండ్,మ్యానువల్ అడంగల్,1బి నందు నమోదు అయి ఉన్నది.ఇది కూడా ఆర్మీ రిజర్వేషన్ కలిగిన పట్టానే.అయితే ఒకే వ్యక్తికీ ఆర్మీ కోటలో రెండు సార్లుపట్టా లు ఇవ్వవచ్చా ?ఇతనికి మొదట సర్వె నెంబర్ 62లో 0.80 సెంట్లు. సర్వేనెంబర్ 63 లో 3.50 ఎకరాలు,మళ్ళిసర్వేనెంబర్ 136-5 లో విస్తీర్ణం 5-00 ఎకరాలు ఎలా ఇస్తారు.దీనిపైన ,నాగరాజు పైన సమగ్ర పొలిసు విచారణ చేస్తే వాస్తవాలు వెలుగు లోకి వస్తాయన్నారు. పోరుమామిళ్ల చెరు వు నుంచి రంగసముద్రం చెరువులోకి సాగునీటి కోసం తీసిన పంట కాలువల వెడల్పు,పొడవులు రికార్డులమేరకుఎంత ఉన్నాయి.ప్రస్తుతం ఎంత వెడల్పు ఉంది. దానిని పూడ్చి అక్రమంగా నిర్మాణాలుచేస్తే ఎందుకు చర్యలు తీసు కోవడం లేదు.ఈ కాలువ పై శ్రీ చైతన్య స్కూల్ దగ్గర నుండి చెరుకూరి చెంద్రాయుడు లాడ్జిదగ్గరవరకు ఏకంగా రూములు కట్టివ్యాపారాలుచేస్తూ బాడుగలు వసూలు చేస్తున్నారు. దీనిపైన సమగ్ర పొలిసు చర్యలు తీసుకోవాల న్నారు.

# రైతులు ప్రధాన మంత్రి పసల్ భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఏవో వెంకట క్రిష్ణా రెడ్డి

ప్రజా భూమి ముద్దనూరు




పంట వేసినప్రతి రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకలో నమోదు చేసుకొని ఇన్సూరెన్స్ చేయించు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది ఇందులో భాగంగా ఆయన గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించి సాగు చేసిన పంటల గురించి రైతులను అడిగి తెలుకున్నారు.గ్రామంలో ఇప్పటివరకు రైతులు మొక్కజొన్న 55ఎకరాలు,ప్రత్తి 40 ఎకరాలు చిక్కుడు 10 ఎకరాలు సాగు చేశామని రైతులు వ్యవసాయఅధికారికి వివరించారు. వర్షం పడితే మినుము,కంది విత్తనాలు సాగు చేస్తామని తెలిపారు.తదుపరి వ్యవసాయ అధికారి క్రిష్ణారెడ్డి రైతులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి వివరించారు.వాతావరణం కు సంబంధించిన పంటలకు బీమా చెల్లించుటకు ఈ రోజు చివరి తేదీ అన్నారు.దిగుబడి ఆధారిత పంటలు సాగు చేసుకొన్న రైతులు ఈ నెల 31వ తేదీ లోపల పంటలకు ప్రీమియం డబ్బులు చెల్లించాలి అన్నారు.పంట ల భీమా రైతుకు ధీమా వంటిది అన్నారు. కంది పంటకి ఎకరానికి 36/- రూపాయలు ,మినుము కు 38/- రూపాయలు,ఎకరానికి,జొన్న పంటకు 38/-ఎకరానికి,అలాగే వరి పంటకి ఎకరానికి 84/-రూపాయలు చొప్పున రైతులు డబ్బులు కట్టాలి అన్నారు.అయితే పంట రుణాలు పొందే రైతులు సంబంధిత బ్యాంకు లోనే ప్రీమియం డబ్బులు చెల్లించాలి అని తెలిపారు.నాన్ లోని రైతులు ఏదేని కామన్ సర్వీస్ సెంటర్ లో గాని ,మీ సేవ కేంద్రం లో గాని అలాగే సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ను సంప్రదించి రైతు వాటా డబ్బులు చెల్లించాలి అన్నారు.తదుపరి రైతులకు పంటల భీమా కు సంబంధించిన కర పత్రాలను అందించారు. గ్రామంలో సాగు చేసిన ప్రత్తి పంటను పరిశీలించి రసం పీల్చే పురుగుల ఉధృతి ని గమనించి జిగురు అట్టలను అమర్చుకోవాలి అన్నారు.రైతులకు నిత్యం అందుబాటులో ఉండి అన్ని సలహాలు సూచనలు అందిస్తున్నామని తెలిపారు.గ్రామంలో సాగు చేసిన పంట సాగు వివరాలను సిబ్బందికి తెలిపి నమోదు చేయించుకోవాలి అన్నారు.గ్రామంలో రైతులకు పకృతి వ్యవసాయ పద్దతులను ఆచరించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఏ.సుధాకర్, యమ్ పి ఈ ఓ బి.గంగయ్య, పకృతి వ్యవసాయ సిబ్బంది ఆర్.రామ సుధ,ఆర్.సల్మా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నిషేధానికి నీళ్లు: విచ్చల విడిగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు

## చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు
## తూతూ మంత్రంగా దాడుల వెనుక అంతర్యం ఏమిటి
## పెదవి విరుస్తున్న ప్రజలు

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల పట్టణం దుకాణాలలో, హోటల్లు, చిరు వ్యాపారులు, పండ్ల మార్కెట్లో ఎక్కడబడితే అక్కడ ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు దర్శనమి స్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినప్పటికీ పట్టణంలో ఎక్కడ చూసినా ప్రజల చేతుల్లో ప్లాస్టిక్ కవర్లు దర్శనమి స్తున్నాయి. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి గుడ్డ సంచులు వాడాలని ప్రభుత్వాలు చెబుతున్నప్పటి కీ వ్యాపారులు ప్రభుత్వ ఆదేశాలను భేఖతార్ చేస్తూ విచ్చల విడిగా కవర్లను అమ్ముతున్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారు. ప్లాస్టిక్ నివారణ దినోత్సవం రోజు మాత్రం మున్సిపల్ అధికారులు నాయకులు అందరూ కలిసి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దామని చెప్తారు తప్ప ఆచరణ చేసిన రోజులు లేవని ప్రజలు అంటున్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల వాతావరణం లో కాలుష్య ఏర్పడుతుంది అయిన ప్పటికీ ప్లాస్టిక్ కవర్ను నిషేధించే నాధుడే కరువ య్యారు. మున్సిపల్ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా దాడులు నిర్వహిస్తారే తప్ప పూర్తిగా నిషేధించేందుకు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు గుసగుసలాడుతు న్నారు. హోటల్లో భోజనాలు పార్సల్ కట్టించేట ప్పుడు కాలుతున్న అన్నాన్ని ప్లాస్టిక్ కవర్ వేసి కట్టడంతో ప్లాస్టిక్ లోనే రసాయనాలు వాటిలోకి వెళ్లే ప్రమాదం ఉందని వారు అంటున్నారు. మరి దారుణం ఏమిటంటే హోటళ్లలో ఇడ్లీలు ప్లాస్టిక్ కవర్ల పై వేయడం చాలా ప్రమాదకరం అని తెలిసి నా కూడా హోటల్ యజమానులు ఇడ్లీ పిండిని ప్లాస్టిక్ కవర్ లోనే పెట్టి ఉడికించడంతో ప్లాస్టిక్ లోనే రసాయనాలు ఇడ్లీలోకి వెళ్లి ప్రజలు అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిసినప్పటికీ మున్సిపల్ అధికారులు నామమాత్రంగానే దాడులు నిర్వహిస్తున్నారు. దాడులు నిర్వహించి పట్టుకున్న కవర్లను గుట్టు చప్పుడు కాకుండా తిరిగి వారికే వెనక్కి ఇస్తున్నారని, ఇలా ఇవ్వడంతో వ్యాపారులకు ఏమి భయము ఉంటుందని, అలా వెనక్కి ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు.హోటళ్లలో అన్నం పార్సల్ కట్టించుకొని ఆ పార్సిళ్ల లో ఉన్న అన్నం భోజనం తిన్న తర్వాత మిగిలిన అన్నాన్ని అలానే పారిపోవడంతో ఆ అన్నాన్ని ఆవులు ప్లాస్టిక్ కవర్ తో సహా తిని చాలా అవులు మరణించడం జరిగింది. మరికొన్ని ఆవులు తిన్న ప్లాస్టిక్ కవర్ అరుగ క ముక్కుల ద్వారా వ్యర్థమంతా కారుతూ దుర్వాసనలు వస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లు తినడం వలన వింత రోగాలు వస్తున్నాయని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వము నిషేధించిన కవర్లు దుకాణాలలో గోధుమపిండి, చక్కర, కంది బేడలు, బెల్లం, చింతపండు, తదితర వస్తువులను ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేసి వారాల తరబడి అలానే ఉంచుతున్నారు. ప్లాస్టిక్ లో ఉన్న కెమికల్స్ అందులో చేరి రోగాల బారిన పడే అవకాశం చాలా ఉంది ఓ పక్క ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేధించమని అధికారులకు జీవోలో ఆదేశించినప్పటికీ అధికా రులు వాటిపై చర్యలు తీసుకోవడం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించి ప ట్టణములో ప్లాస్టిక్ కవర్ లేకుండా చేసి ప్లాస్టిక్ రహిత పులివెం దుల గా నిలపాల్సిన బాధ్యత మున్సిపల్ అధికా రులపై ఉందని ఇందుకు కూడా ప్రజలు స్వచ్ఛందం గా సహకరించాలని చెప్పుకోవచ్చు. నాయకులు కూడా అధికారులకు తెలియజేసి ప్లాస్టిక్ రహిత పులివెందులగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు: దాడుల సమాచారం లీక్.. ఎరువుల దుకాణాలు క్లోజ్

## మూత వేసిన దుకాణాలపై చర్యలు ఉండేనా ?

ప్రజాభూమి, పులివెందుల




ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో రైతులకు నాణ్య మైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందించాలనే ముఖ్య లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ అధికారులు ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం పులివెందుల పట్టణంలో ఎరువుల దుకాణాల పైన విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ డిఎస్పి పి .మల్లికార్జున్ రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ వెంకటేశ్వర్లు,స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి లు వివిధ షాపుల్లో తనిఖీలు నిర్వహిం చారు. ముందుగా శ్రీ గురు బాలాజీ ఫర్టిలైజర్స్ షాప్ లో తనిఖీలు నిర్వహించి ఇందులో భాగంగా స్టాక్ రెజిస్టర్లు,ఎరువుల నిలువలు ప్రత్యక్ష వినియోగం బదిలీ మిషన్ ద్వారా అమ్మకాలు వీటన్నిటిని క్లుప్తంగా పరిశీలించారు. అందులో ముఖ్యంగా ఫారం ఓ నమోదు కాని ఎరువులు అదేవిధంగా అనుమతిపారాలు లేని ఎడల సుమారు 5.92 లక్షలు విలువచేసే ఎరువులు,అదేవిధంగా శిరీష ఫర్టిలైజర్స్ దుకాణంలో వివిధ కారణాల చేత సుమారు 15.36 లక్షల రూపాయల విలువచేసే ఎరువుల అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగింది. 21 రోజు ల లోపల సంబంధింత పత్రాలు సమర్పించాలని లేనియెడల ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామ ని విజిలెన్స్ అధికారులు తెలియజేశారు. మిగతా ఎరువుల దుకాణాలు మూత వేసి ఉండడంతో అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడిఎ కార్యాలయం టెక్నికల్ వ్యవసాయ అధికారి గోవర్ధన్, పులివెందుల డివిజన్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దాడుల సమాచారం లీక్... ఎరువుల దుకాణాలు క్లోజ్

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని దాడుల సమాచారం లీక్ కావడంతో ఎరువుల దుకాణ యజమానులు దుకాణాలు క్లోజ్ చేశారు. ఎరువుల దుకాణాలు మూతపడడంతో రైతులు ఇబ్బందులకు ఎదుర్కొ న్నారు.అన్ని సక్రమంగా ఉంటే మూత వేయాల్సిన పని ఏముంది అని కొందరు ప్రశ్నిస్తున్నారు. పులివెందులలో ఎరువుల దుకాణాలలో ఎక్కువ శాతం కల్తీ విత్తనాలు విక్రయించడం వల్ల రైతులు నష్టపోయిన సంఘటనలు ఓ కొల్లలుగా ఉన్నాయి. ఎరువుల దుకాణాలు మూత వేయడం వెనుక అధికారుల హస్తం ఉందని కొందరు నిర్భయంగా చెబుతున్నారు. మూత వేసిన దుకాణాలపై చర్యలు ఉండేనా అని కొందరు ప్రశ్నిస్తున్నారు.ఏది ఏమైనాప్పటికీ రైతులను నిండా ముంచే కల్తీ ఎరువులు విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

గుంటూరు పోవాలప్పు... లేట్ అయితాది !

మూత వేసిన ఎరువుల దుకాణాలపై చర్యలు తీసుకుంటారా అని కొందరు విలేకరులు అధికారులను అడగగా ఒక అధికారి లేట్ అయితాదప్పా.. గుంటూరు పోవాలా దుకాణాలు మూత వేశారు ఏం చేద్దాం అని జవాబు ఇచ్చారు. దీంతో కొందరు పులివెందుల వ్యవసాయ అధికారు లు ఎరువుల దుకాణ యజమానులకు ఫోన్ చేసి ఒకటి రెండు దుకాణాలను తెరిపించి తనిఖీలు నిర్వహించారు.

# హెచ్ఎం తీరుపై ఆగ్రహం వ్యక్త పరిచిన సబ్ కలెక్టర్

## హెచ్ఎం ను విచారిస్తున్న సబ్ కలెక్టర్..



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం విద్యా కమిటీ చైర్మన్ పటాన్ నాగుర్ ఖాన్ చేసిన ఆరోపణలకు స్పందించిన అధికారులు, సబ్ మూ కలెక్టర్ వెంకట్ త్రివినాధ్ మరియు తాసిల్దార్ చిరంజీవి పాఠశాలలను తనిఖీ చేపట్టారు.మార్కాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై విద్య కమిటీ చైర్మన్ చేసిన అవినీతి ఆరోపణల నిమిత్తం, వెంటనే స్పందించిన అధికారులు, అవినీతి విచారణలో భాగంగా తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్, తహసిల్దార్, విద్యాశాఖ అధికారులు పాఠశాలకు చేరుకొని హెచ్ఎం శ్రీదేవి అవినీతిపై విచారిస్తున్నారు.

# ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ కె వి ఎన్ కుమార్..!



ప్రజాభూమి, చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల న ఎ ా ద ్ ం న ం పెంచాలని,విద్యార్థుల యొక్క ప్రగతి నివేదికలనుఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేస్తూ వారి విద్యా సామర్థ్యాలను పెంపొందించుకోవడంలో తోడ్పాటు అందించాలని, అలాగే మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పెంచి పౌష్టికాహారాన్ని అందించాలనిసూచించారు.అదేవిధంగా మునుపటి విద్యా సంవత్సరంలోని పదవ తరగతి ఫలితాలను ప్రధానోపాధ్యాయులతో చర్చించి ,ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి నందు ఉత్తమ ఫలితాలను సాధించుటలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారిని ఎస్ .లలిత కుమారి మరియు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదా మరియు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పాపాగ్ని నదిలో కొత్త నీటి ఫిల్టర్లను పరిశీలించిన సర్పంచ్

ప్రజాభూమి, వేంపల్లె



గత కొన్ని రోజులుగా వేంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నీటి సరఫరా తక్కువ కావడంతో ప్రజలు తీవ్ర ఇ బ్బ ం ద ్ ం ల ం ఎదుర్కొంటున్నారు. దీంతో పాపాగ్ని నదిలోని నీటి ఫిల్టర్లను సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. ఫిల్టర్లలో పూర్తిగా నీరు రాకపోవడంతో నీటీ ఎద్దడి ఏర్పడిందని కావున సత్వరం పాపాగ్ని నదిలో కొత్త ఫిల్టర్లు వెయ్యాలని ఆయన అధికారులను ఆదేశించారు. వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు నీటి సమస్య ఉండకూడదని వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. దీంతో సర్పంచ్ ఆదేశాలతో పంచాయతీ నిధుల తో పాపాగ్ని నదిలో ఐదు నూతన ఫిల్టర్లు, నూతన పైపులైను వేసి వాటర్ ట్యాంకులకు అనుసంధానం చేయడం జరిగింది. దీంతో త్రాగునీటి సమస్య తగ్గుముఖం పడుతుందని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన వెంట వైసీపీ నాయకులు అది కసిరెడ్డి, వార్డు మెంబర్ సునీల్ మరియు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# నేడు గండి క్షేత్రంలో బహిరంగ వేలం పాట

ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రంలో బహిరంగ వేలం పాట ద్వారా టెండర్లు నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య, గండి దేవస్థాన ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణతేజ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది కాలం పాటు పూలు విక్రయించుకునేందుకు హక్కు, టోల్గేట్ వసూలు, అలాగే శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా శ్రీ వీరాంజనేయ స్వామి వారికి పుష్పాలంకరణ ఏర్పాట్లకు సంబంధించిన టెండర్లను బుధవారం ఉదయం 10 గంటలకు గండి క్షేత్రంలోని కార్యాలయం నందు వేలం పాట నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు రెవెన్యూ డివిజన్ అధికారి పులివెందుల వారి ఆధ్వర్యంలో శ్రావణమాసాలలో తీసుకోవలసిన ఏర్పాట్ల గురించి దేవస్థానము కార్యాలయము నందు సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# చంద్రగిరి మండల బిజెపి అధ్యక్షుడిగా కాకిమానుమునిరాజ..!

ప్రజా భూమి, చంద్రగిరి:

చంద్రగిరిలో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం బైపాస్ రోడ్డులోని ఢిల్లీ హెూటల్ లోమండల ఇంచార్జ్ టిడి వరప్రసాద్ ంఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకట ముని,మాజీ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడుని ఎన్నుకునేందుకు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రియాశీలక సభ్యులందరూఏకగ్రీవంగా కాకి మానుమునిరాజ నుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడిగాఎన్నికైనకాకి మాను ముని రాజ మాట్లాడుతూమండల పరిధిలో బిజెపి పార్టీని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకుకేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలనుప్రజల దృష్టికి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులుమరియు చంద్రగిరి మండలంలోని క్రియాశీలక సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మునిగిరెడ్డి,సునీల్ యాదవ్,సంగీతం దొరస్వామి,టి ఏ ప్రసాద్, ఇందు శేఖర్,గురువయ్య, లక్ష్మయ్య,లక్ష్మమ్మ ,కె. రాణి,ప్రశాంతి,చంద్రకళ, దొరస్వామి నాయుడు, పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణాపై ఆర్డీఓ దాడి: పలు వాహనాలకు జరిమానా విధింపు:ఆర్డిఓ మహేష్



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం డివిజన్ పరిధిలో గల తాడిమర్రి బత్తలపల్లి ధర్మవరం మండలాలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న పలు వాహనాలపై ఆర్డిఓ మహేష్ ఆకస్మిక దాడి చేశారు.ఈ ఆకస్మిక తనిఖీలో పలు ఇసుక వాహనాలను తరలిస్తున్న జెసిబి తో పాటు పలు వాహనాలను గుర్తించి సీజ్ చేసి జరిమానా విధించడం జరిగిందని ఆర్డీవో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న ఫిర్యాదులు అధికంగా రావడంతో ఈ ఆకస్మికంగా దాడులను నిర్వహించడం జరిగిందని తెలిపారు.అక్రమ ఇసుక తరలింపులో మూడు ట్రాక్టర్లు,రెండు టిప్పర్లు,ఒక జెసిబి వాహనాలను గుర్తించి సీజ్ చేసి జరిమానా విధించడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనపై పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పురాతమైతే మైండ్స్ అండ్ మినరల్స్ చట్టం కింద నేరంగా





భావించి కేసులను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గ ప్రజలు కూడా ఇలాంటి అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని పోవాలని తెలిపారు. సమాచారమిచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వానిబంధనలను ఎవరైనా అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని వారి హెచ్చరించడం జరిగింది. అనంతరం పోలీస్ శాఖ గనుల శాఖకు తగిన సూచనలను వారు తెలియజేశారు. అంతేకాకుండా ఈ తనిఖీల ద్వారా అధికారులు అక్రమ ఇసుక రవాణా చర్యలపై నిఘా కొనసాగించాలని, సమాచారం అందిన వెంటనే తక్షణ చర్యలు చేపట్టాలని వారు తెలిపారు.ఈ ఇసుక అక్రమ రవాణాపై ఎవరిని ఉపేక్షించమని వారు తెలియజేశారు.

# అభివృద్ధికి అడ్డుపడుతూ మాపై విమర్శలా!?

**మేయర్ వసీంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం**

**నడిమివంక ప్రొటెక్షన్ వాల్స్, బ్రిడ్జిల నిర్మాణం చేపడుతామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**తాము ఏ ప్రతిపాదనలు పంపినా.. మేయర్ అడ్డుకుంటున్నారన్న ఎమ్మెల్యే**

ప్రజాభూమి, అనంతపురము

స్థానిక నగరంలో తాము ఏ అభివృద్ధి పని చేయాలన్నా నగర మేయర్ వసీం అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆరోపించారు. 47వ డివిజన్ రంగస్వామి నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నడిమి వంక ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ నిర్మించాల్సిన ప్రొటెక్షన్ వాల్స్, బ్రిడ్జిల గురించి చర్చించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ సౌకర్యాలు, సరుకులు సక్రమంగా అందిస్తున్నారా లేదా? అని పిల్లలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పింఛన్ దారులతో మాట్లాడి ఇంటి వద్దకే పింఛన్ వస్తోందా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అక్టోబర్ –2 నాటికి డంపింగ్ యార్డ్ ను పూర్తిగా తరలిస్తామని పునరుద్ఘాటించారు. నడిమి వంక, మరువ వంక ప్రొడక్షన్ వాల్స్, బ్రిడ్జి నిర్మాణాలు చేపడతామన్నారు. నేను ఎక్కడ అభివృద్ధి చేశానన్నది మేయర్ పదేపదే ప్రశ్నిస్తున్నారని అయితే ఎక్కడెక్కడ ఎంత మొత్తంలో ఖర్చు చేసి అభివృద్ధి చేశామన్నది పాంప్లెట్ పేపర్ వేసి వివరించామన్నారు. అయినా మేయర్ కు అర్థమైనట్టు లేదన్నారు. మున్సిపాలిటీలో



ఏ అభివృద్ధి పనులకు ప్రపోజల్ పెట్టినా అడ్డుకుంటున్నారన్నారు. 45 మంది కార్పొరేటర్లు ఉన్నారని.. కౌన్సిల్ తీర్మానం చేయాలంటూ దాటవేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఆటంకాలను దాటుకుంటూ 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. రానున్న నాలుగేళ్లలో అనంతపురం నగరం వైపు రాష్ట్రం మొత్తం చూసేలా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. మరోవైపు జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని వినాశనం చేసి పది లక్షల కోట్లు అప్పు పెట్టి పోయారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పూర్తిస్థాయిలో కష్టపడుతూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టారన్నారు. వారిద్దరిపై ప్రజలతో పాటు పెట్టుబడిదారులకు కూడా నమ్మకం ఏర్పడిందన్నారు. అందుకే రాష్ట్రంలో ఏడాది కాలంలోనే 9.50 లక్షలు కోట్ల రూపాయల పెట్టుబడులు, 8.50లక్షలు ఉద్యోగాలు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లాకు కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ నాయకులు, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, దలవాయి రమాదేవి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ పై పుట్లూరులో విద్యార్థులకు అవగాహన సదస్సు

**భూమిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేసేందుకు ముందడుగు.**

**విద్యార్థులకు అవగాహన కల్పించిన యూఎస్ఏ డాక్టర్ ప్రవీణ సోలిపురం**

**విద్యార్థులకు ఉచితంగా వ్యాక్సిన్ అందించేందుకు ఫండింగ్ చేసిన దీక్షిత, అనిష్**



ప్రజాభూమి, పుట్లూరు.

ప్రస్తుత కాలంలో క్యాన్సర్ బారిన పడి ఎంతోమంది ప్రాణాల సైతం పో గొ ట్ట క ు ం ట ు న్న పరిస్థితులను చూస్తున్నాం. అయితే చాలామంది క్యాన్సర్ పై అవగాహన లేకపోవడం, చికిత్స చేయించుకోవాలంటే పేద ప్రజలకు భారంగా మారిన సందర్భాలను ఎన్నో చూస్తున్నాం. అలాంటి వాటిని అరికట్టేందుకు భూమిరెడ్డి ట్రస్ట్ ముందడుగు వేసింది. యూఎస్ఏ లో ఉన్న డాక్టర్లను సంప్రదించి క్యాన్సర్ లో మూడవ ప్రమాదకరమైన హెచ్ పి వి పై అవగాహన కల్పించాలని నడుం బిగించారు.

అనంతపురం జిల్లా పుట్లూరు మండలంలో హెచ్ పి వి క్యాన్సర్ పై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. భూమిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో డాక్టర్ యూఎస్ఏ ప్రవీణ సోలిపురం ముఖ్యఅతిథిగా హాజరై గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ పై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.




భారతదేశంలో క్యాన్సర్ సంబంధిత మరణాలకు ప్రధాన కారణాలలో గర్భాశయ క్యాన్సర్ ఒకటి అన్నారు. మహిళలలో ఇది 3వ అత్యంత సాధారణ క్యాన్సర్ అన్నారు. హెచ్ పి వి వ్యాక్సిన్ 9 ఏళ్ల నుండి 26 ఏళ్ల వయస్సు మధ్య వారికి రెఫర్ చేస్తారన్నారు. ఈ వ్యాక్సిన్ ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేవన్నారు. ఈ వ్యాక్సిన్ ధర మార్కెట్టులో దాదాపు రూ. 3వేలు ఉందన్నారు. విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు డాక్టర్ ప్రవీణ సోలిపురం, అనీషా చెరుకు, దీక్షిత, తివిష దేవిరెడ్డి,మీహిక దేవిరెడ్డి, ఇషికా పోచం లు కలిసి యూఎస్ఏ లో ఫండింగ్ ఏర్పాటు చేశామన్నారు. హెచ్ పి వి వ్యాక్సిన్ పై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారితో సంతకాలు చేయించుకుని సర్వే చేశామన్నారు. త్వరలోనే విద్యార్థులకు వ్యాక్సిన్ అందేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో భూమి రెడ్డి ట్రస్ట్ సభ్యులు భూమిరెడ్డి నాగార్జున్ రెడ్డి, భూమిరెడ్డి సునీత, మండల వైద్యాధికారి శ్రీ వాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు,

అదే విధంగా విద్యార్థుల కోసం దాదాపు 45 వేల రూపాయలు విలువచేసే స్టీల్ భోజనం ప్లేట్లను పాఠశాలకు అందించడం జరిగింది..

# పాలకుల నిర్లక్ష్యంతోనే సమ్మెలోకి పారిశుద్ధ్య కార్మికులు-సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు తీవ్రతరం

## -సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు న్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో దీక్షలను చేస్తున్న పాలకులు, అధికారుల్లో కనీస స్పందన లేక పోవడంతోనే బుధవారం నుంచి పారిశుద్ధ్య కార్మికులు విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందని సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు 22వ రోజుకు చేరాయి. మంగళవారం జరిగిన దీక్షలకు సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా సిఐటియూ, నాయకులు, కార్మికులు నిరసన కార్యక్రమంలో భాగంగా మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అనంతరం సిఐటీయూ జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు సమస్యల పరిష్కారం కోసం పలు ఆందోళనలు చేసినా, ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా స్పందన లేదన్నారు. గత 22 రోజుల నుంచి శాంతియుతంగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేస్తున్న పాలకులు, అధికారులు ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదన్నారు. గత సమ్మె కాలం నాటి ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కోశాధికారి గోర్లి, వెంకటరమణ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికుల 17 రోజుల సమ్మె సందర్భంగా మున్సిపల్ పరిపాలన అధికారులు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి మార్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 62 సంవత్సరాలకు రిటెర్మెంట్ వయస్సు పెంచాలని, అంతవరకూ 60 ఏళ్లకు రిటైర్ అవుతున్న వారికి నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు, అనారోగ్యంతో మరణిస్తున్న వారి కుటుంబాలకు నష్టపరిహారం పెంచి ఇస్తామన్నారని, నేటికీ జిఓ ఇవ్వ లేదని తెలిపారు. దహన సంస్కారాలకు ఇచ్చే మట్టి ఖర్చులు పెంచి ఇస్తామన్న జిఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలో పెరిగిన ప్రజలకు తగ్గట్టుగా కార్మికుల సంఖ్యను పెంచాలని, పనిముట్లు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని కోరారు. ప్రధాన సమస్యలతో పాటు స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిన్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, జగదీష్, కోశాధికారి ఆనంద్, నాయకులు రామచంద్ర, బాబయ్య, మూర్తి, శంకరా, చంద్రశేఖర్, కుమార్, బాలాజీ, చంద్ర, మూర్తి, కవిత మ్మ గంగ రత్నమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram, Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677